ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 285 TUESDAY 18th JANUARY 1949 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

మదరాసు రేసులు
1948—49
జనవరి మీటింగు
22-1-1949 శనివారము
శివగంగ కప్

"ఆజాద్ కాశ్మీర్ సేనలను నిరస్త్రులచేయుట జరుగదు"

"కల్లోలం సెటాల్, ట్రాన్స్‌వాల్ రాష్ట్రాలకువ్యాపించేప్రమాదంఉంది"

డర్బాన్ అల్లరుల కారణములను వివరిస్తూ ప్రభుత్వానికి భారతీయ నాయకుని విజ్ఞప్తి

డర్బాన్, జనవరి 17: మూడురోజులపాటు డర్బాన్‌లో జరిగిన భారతీయ- ఆఫ్రికన్ కలహాలలో 105 మంది మరణించిరనీ, 50మంది గాయపడిరనీ తెలుస్తున్నది. మరణించినవారిలో ఒక యూరపియన్ ఉన్నాడనీ, ఆఫ్రికన్‌లు, భారతీయులు సరిసమానంగా చనిపోయి ఉంటారనీ తెలుస్తున్నది. దక్షిణాఫ్రికా రక్షణమంత్రి ఇరాజ్మస్, న్యాయశాఖామంత్రి స్వార్ట్జ్‌లు నిన్న కల్లోలప్రాంతాలలో పర్యటన జరిపి ఒక సంయుక్త ప్రకటనచేసిరి. పరిస్థితులు అదుపులో ఉన్నవనీ, మళ్లీ విషమించకుండా కట్టుదిట్టాలు చేయబడినవనీ, కల్లోలాలు ఒక పథకం ప్రకారం జరిగినట్లు కనిపించటంలేదనీ, వారు తెలియజేసిరి.

వీ రీవేళ కల్లోలములనుగురించి దక్షిణాఫ్రికా ప్రభుత్వమున కొక నివేదికను సమర్పించనున్నారు. ఈ సందర్భములో దక్షిణాఫ్రికాప్రభుత్వము ఒక విచారణ జరిపించునని తెలియుచున్నది.

ప్రస్తుతం డర్బాన్ నగరంలో 2000 మంది సైనికులు, సాయుధపోలీసులు సాయుధశకటాలలో గస్తీ తిరుగుచున్నారు. శాంతిభద్రతలు కాపాడుటకు వారిని ఎంతకాలమైనా అక్కడ నిలిపెడుమని దక్షిణాఫ్రికా ప్రభుత్వం ప్రకటించినది. కల్లోలాలు ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపిస్తున్నవని 'సండే క్రానికల్' (బ్రిటిష్) పత్రిక డర్బాన్ విశేషపంపినవార్తను ఆ పత్రిక చాలా ప్రాముఖ్యంగా ప్రకటించినది. బ్రిటిష్ పత్రికలు చాలాభాగం ఇదే భయాన్ని ప్రకటించినవి.

నిన్నరాత్రి నాటాలిస్ జిల్లాలో ఒక భారతీయుని ఇంటికి నిప్పంటించబడినది. నిన్నపొద్దున కొందరు భారతీయులు పోలీసు అనుచోటికి ఒక కారుతో వచ్చి కొందరు ఆఫ్రికనులపై దాడి జరుపుటచే ఇద్దరు ఆఫ్రికన్లు మరణించిరనీ, ముగ్గురు తీవ్రంగా గాయపడిరనీ డర్బాన్ జిల్లా పోలీసు అధికారి ప్రకటించెను. భారతీయులు, ఆఫ్రికనులు సాయుధులై కార్లలో బయలుదేరి దూర ప్రాంతాలలో కూడా కల్లోలములను కలిగిస్తున్నారని అతడు ఆరోపించెను.

ఆఫ్రికన్ నాయకుని విజ్ఞప్తి

ఉసూటూ అనే ఆఫ్రికన్ తెగనాయకుడు, జులూ జాతి అంతటికీ రాజుగా పరిగణించ బడుతున్నవాడూ అయిన సైరియస్ భేకూజులు నేడు కలహాలు జరిగినందుకు గాఢ సంతాపమును ప్రకటించెను. రక్తపాతం, విధ్వంస కృత్యాలు కట్టిపెట్టవలసినదని ఆయన తన జాతి ప్రజలకు విజ్ఞప్తి చేసెను. ఈ సంక్షోభం శాంతియుతంగా పరిష్కారం కాగలదని ఆయన ఆశించెను.

కలహకారణం: భారతీయ నాయకుని ప్రకటన

డర్బాన్ జిల్లా నుండి ఎలుగెత్తే 'సండే టైమ్స్' పత్రిక నేడు కల్లోలాలపై ఒక ప్రత్యేక వ్యాసాన్ని ప్రకటించినది.

(3వ పేజీ చూడుడు)

మలయాకు అధినివేశప్రతిపత్తి

బ్రిటిష్ ఆశయ వివరణ

మాల్కం మాగ్డొనాల్డ్ రేడియో ప్రసంగం

సింగపూరు, జనవరి 16: "బ్రిటిష్ కామన్వెల్తులోని స్వపరిపాలనా యుత రాజ్యముల సరసన సమానమైన స్థానమును మలయాకూడా ఆక్రమించరోజు రాగలదని బ్రిటిషుప్రభుత్వం ఆశించుచు దానికై నిరీక్షించుచున్నది", అని ఆస్ట్రేలియా సిడ్నీ బ్రిటిష్ కమిషనర్ జనరల్ మాల్కం మాగ్డొనాల్డ్ సింగపూర్ రేడియోనుండి ఉపన్యసించుచు నేటిరాత్రి తెలిపెను.

"ఇదే మా వాగ్దానము దానిని మేము ఎన్నటికీ భంగపరచము. వివిధజాతులకు చెందిన విభిన్నవర్గములవారు ఇచ్చట వుండుటచేత 'విభజించి పాలించు' సిద్ధాంతమును అనుసరించుచూ, బ్రిటిష్‌వారు పరిస్థితిని స్వప్రయోజనమునకై వినియోగించుకొనుచున్నారని అప్పుడప్పుడు వ్యాఖ్యానించు విమర్శకులు లేకపోలేదు. ఈవిమర్శ కంటే సత్యదూరమైన విషయము వేరొకటి వుండెబోదు. ఈ ఆరోపణకు ఏదీ పూర్తిగా విరుద్ధమో దానిని కొనసాగించుటే మా కర్తవ్యము. విభిన్న వర్గములను ఐక్యముచేసి, పరిపాలనాధికారమును క్రమశః వారి అధీనముచేయుటే మా ఉద్దేశ్యము. మలయులను, మలయన్ చైనా వారినీ, మలయా భక్తివిశ్వాసములను ప్రదర్శించు ఇతర వర్గములను సర్వ సౌభ్రాతృత్వ ఆశయులనూ, సమాన దేశభక్తి ప్రబోధితులనూగా చేసి కూడదీయు ఏ కార్యక్రమమునైనను మేము బలపరచెదము." అనికూడ మాల్కం మాగ్డొనాల్డ్ అనెను.

యుద్ధవిరమణ పథకానికి పాకిస్తాన్ ప్రభుత్వవ్యాఖ్య

లోజానో - జఫ్రుల్లా లేఖల ప్రకటన

లాహోర్, జనవరి 16: కాశ్మీర్ సమస్యాపరిష్కారం విషయమై తమకూ, ఐక్యరాజ్యసమితి కాశ్మీర్ కమీషన్‌కు జరిగిన సంప్రదింపుల సారాంశమును, 1948 ఆగస్టు 13 వ తేదీ డిశంబరు 11 వ తేదీ కమీషన్ తీర్మానమునకు తమ అన్వయమును విశదపరచుచూ, పాకిస్థాన్ ప్రభుత్వం నేటిరాత్రి ఒక ప్రకటన వెలువరించెను.

"కాశ్మీర్‌లో నిష్పాక్షికమైన, స్వేచ్ఛాపూర్వకమైన విధముగా జనవాక్యం నిర్ణయమగుటకు యేయేవి అవసరమని పాకిస్థాన్ తలంచినదో, అవి అన్నీ కమీషన్ ప్రతిపాదనలలో లేకపోయినప్పటికి, అంతర్జాతీయ శాంతి భద్రతల పరిరక్షణకు తోడ్పడవలెనను సంకల్పముతో, కమీషన్ ప్రతిపాదనలను, పాకిస్థాన్ ప్రభుత్వ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ అంగీకరించెను.

పాకిస్థాన్ సైన్యములు ఆక్రమణ క్రిందనున్న సంస్థాన భూభాగము యికమీద ఆజాద్ కాశ్మీర్ సైన్యములు ఆక్రమణక్రింద ఉండును. ఆజాద్ కాశ్మీర్ సైన్యములకు ఉద్వాసన చెప్పవలెనని గాని, వాటి చేపూర్తిగా ఆయుధవిసర్జన చేయించవలెనని గాని, ఆగస్టు 13 వ తేదీ తమ తీర్మాన ఉద్దేశ్యముకాదని కాశ్మీర్ కమీషన్ ఖచ్చితముగా తెలిపినది. సంస్థాన వాస్తవ్యులు గాని కొండజాతుల వారిని, పాకిస్థాన్ పౌరులను, ఉపసంహరించుటకు, శక్తివంచనలేని ప్రయత్నము చేయుటకు పాకిస్థాన్ సమ్మతించినది. యుద్ధ విరమణ సరిహద్దుకు యిరుప్రక్కలఉన్న సైన్యములలో చాలా భాగము ఆయుధ విసర్జన చేయునట్లు చూచెదమని కమీషన్ వారు తెల్పిరి" అని పాకిస్థాన్ ప్రభుత్వం యీ ప్రకటనలో స్పష్టపరచినది.

ప్రకటన పాఠం

ఐక్యరాజ్యసమితి కాశ్మీర్ కమీషన్ వారు, 1949 జనవరి 5 వ తేదీన ఆమోదించిన తీర్మానము, 6 వ తేదీన ప్రకటింపబడినది. కాశ్మీర్ తగాదా పరిష్కారమునకు పాకిస్థాన్ భారత ప్రభుత్వములు అంగీకరించిన సూత్రము, యీ తీర్మానములో పొందుపరచబడెను. ఇది అనేక నెలలుగా జరిగిన సంప్రదింపులకు నడచిన ఉత్తర ప్రత్యుత్తరాలకు పర్యవసానము.

అసలు, కాశ్మీర్ సమస్యా పరిష్కార సంప్రదింపుల తొలిమెట్టం, సెప్టెంబర్ 9 వ తేదీతో పూర్తియైనది. ఆగస్టు 13 వ తేదీ తమ తీర్మానమును, యీ తీర్మానమునకు సంబంధించి, పాకిస్థాన్ భారత ప్రభుత్వములతో తమకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములను, కమీషన్‌వారు ప్రకటించి, అటుతరువాత జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములను, జనవరి 5 వ తేదీ తమ తీర్మానముతోపాటు, కమీషన్‌వారు ప్రకటించలేదు. కమీషన్ విజ్ఞప్తి ననుసరించి, ఉత్తర ప్రత్యుత్తరములను పాకిస్థాన్ ప్రభుత్వముగూడా ప్రకటించలేదు.

అయితే, డిశంబర్ 20, 22 వ తేదీలలో, పండిత్ జవహర్‌లాల్ నెహ్రూలకు, డా॥ లోజానోకు జరిగిన సంప్రదింపుల

(2-వ పేజీ చూడుడు)

సమితి సభ్యత్వానికి ఇజ్రాయిల్ దరఖాస్తు

ఈసారి ఫలించవచ్చునని ఆశాభావము

లేక్‌సక్సెస్, జనవరి 16. ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వముకొరకు 'ఇజ్రాయిల్' ప్రభుత్వము మరొకసారి గట్టిప్రయత్నము చేయవచ్చునని ఇచ్చట పరిశీలకులు అభిప్రాయపడుచున్నారు. యూదు రాజ్యమును క్యూబాప్రభుత్వము ఇటీవల గుర్తించుటే ఈ అభిప్రాయమునకు దోహదమిచ్చుచున్నది.

సమితిలో ఇజ్రాయిల్ సభ్యత్వమును క్యూబా ప్రభుత్వము ఇదివరలో ఒకసారి ప్రతిఘటించి వున్నను, ఇప్పుడు దాని దృక్పథము మారినది.

"ఇజ్రేల్"తో అరబ్ రాజ్యాలన్నిటి సంధిసంప్రతింపుల అవకాశం

రోడ్స్‌దీవి చర్చలు ఫలించేసూచన: ఫలూజాలోని ఈజిప్షన్ సేనల విడుదలకు ఒప్పందం

లండన్, జనవరి 17. రోడ్స్ దీవిలో ప్రస్తుతము జరుగు రాజ్యమైన 'ఇజ్రేలీ' ప్రభుత్వమునకు ఈజిప్టు ప్రభుత్వమునకు పాలస్తీనా యుద్ధవిరమణ స్థితిసరిచేయుటకు సంప్రతింపులు జరుగుచున్నవి. ఈ సంభాషణలు సఫలమయినచో అరబ్ సమితికి చెందిన వివిధ రాజ్యముల ప్రభుత్వములు కూడ 'ఇజ్రాయిల్'తో శాంతి రాయబారములు జరుపుట అవసరమను ఆదేశము వెలువడ వచ్చునని జెరూసలెమ్ వార్తలు తెలుపుచున్నవి.

రోడ్స్ దీవిపై "ఇజ్రేలీ ఈజిప్టు" సంభాషణలు సక్రమముగానే జరిగి సంతృప్తికరముగానే సాగుచున్నట్లు గతరాత్రి వార్తలు వచ్చినది. ఐక్యరాజ్యసమితి తాత్కాలిక మధ్యవర్తి రాల్ఫ్ బంచ్‌తో యుద్ధరంగ, ఈజిప్టు ప్రతినిధివర్గములు అంతరంగిక సంప్రతింపులు జరుపవచ్చు.

మిగత అరబ్ రాజ్యములతో కూడ 'ఇజ్రాయిల్' ప్రభుత్వము సంప్రతించగలదని యూదు రాజధాని టెల్‌అవీవ్‌లో విజ్ఞులద్వారా తెలియుచున్నది. ఈవిషయమును అతి గోప్యముగ నుంచుచున్నారు. త్వరలో 'ఇజ్రాయిల్', ట్రాన్స్‌జోర్డాన్ ప్రభుత్వముల మధ్య తప్పక ఒప్పందము కుదరగలదని విశ్వసనీయమైన వర్గముల ద్వారా తెలియుచున్నది.

ఉత్తర నెగెవ్ ప్రాంతములోని ఫలూజా పట్టణమువద్ద యూదుబోనులో చిక్కుబడిన ఈజిప్షన్ సైన్యమును విడుదలచేయు విషయమై ఇజ్రాయిల్, ఈజిప్టు ప్రభుత్వములు ఒక ఒప్పందమునకు రాగలిగినట్లు రోడ్స్ దీవిలోని సమితి కార్యాలయము గత రాత్రి ప్రకటించినది. ఈజిప్టుసేనలు ఫలూజాలో గత అక్టోబరు మాసమునుండి చిక్కుబడి వున్నవి.

పాలస్తీనా తాత్కాలిక మధ్యవర్తి డా॥ బంచ్ న్యాయశాస్త్ర సలహాదారు కాన్‌స్టాంటిన్స్ స్టాక్రోపోలస్ మిగత అరబ్ రాజ్యములన్నీ కూడ 'ఇజ్రాయిల్'తో శాంతి రాయబారములు జరుపవలెనని కోరబడగలదని సిరియన్ ప్రధాని ఖలీద్ ఆల్ అజ్జాంతో అన్నట్లు తెలియుచున్నది. రోడ్స్ దీవిలో యూదు - ఈజిప్టు చర్చలు ఫలించేపక్షమున ఇట్టి రాయబారములు జరుపవలసి వచ్చునట.

యూదులతో సంధి సంప్రతింపుల రాయబారములు జరుపుటకు ఆరబ్ రాజ్యములు ఎంతవరకు సిద్ధముగా నున్నవో తెలుసుకొనుటకై స్టాక్రోపోలస్ ఇటీవల బెరూట్, అమ్మాన్ నగరములకు వెళ్లి లెబనాన్ ట్రాన్స్‌జోర్డాన్ ప్రభుత్వములతో సంప్రతించివచ్చెను. ఈ సంప్రతింపులు ముగిసిన వెనుకనే ఇతడు సిరియాప్రధానితో సమావేశము చిప్పుట జరిగినది.

లెబనాన్ - యూదు ప్రతినిధుల చర్చలు?

లెబనాన్ ప్రతినిధివర్గము రోడ్స్ దీవికి చేర్చుటకు ఐక్యరాజ్యసమితి విమానమొకటి హైఫాలో సిద్ధముగనున్నట్లు తెలియుచున్నది. యూదు లెబనాన్ ప్రతినిధులమధ్య ఉత్తరదిశన ఒకప్రాంతములో ఇప్పుడు సంప్రతింపులు సాగుచున్నవనీ, ఇవి ఫలించదుపక్షమున లెబనాన్ ప్రతినిధివర్గము రోడ్స్‌దీవికి పయనమగుననీ ఇదే వార్త తెలుపుచున్నది.

యూదు-ఈజిప్టు ప్రతినిధివర్గముల సమాలోచనలు రోడ్స్‌దీవిలో ప్రారంభమైనేటికి నాల్గురోజులైనది. ఈ సంప్రతింపులు సామరస్యపూర్వకముగా సాగుచున్నవని విషయజ్ఞుల భావన.

ఈజిప్టు ఋణము

పాలస్తీనాపై జరుగుచున్న దురాక్రమణను తిరిగివేయుటకై ఈజిప్టుప్రభుత్వం 3 కోట్ల ఈజిప్షన్ పౌండ్లను ఋణముచేయదలచినది. దేశప్రజలందరూ ఈ ఋణమునకు విరివిగా సహాయపడవలెనని కోరుచూ ఈజిప్టుప్రభుత్వము ప్రత్యేక విన్నపము చేసినది.

"ఇజ్రేల్"తో అరబ్ రాజ్యాలన్నిటి సంధిసంప్రతింపుల అవకాశం

రోడ్స్‌దీవి చర్చలు ఫలించేసూచన: ఫలూజాలోని ఈజిప్షన్ సేనల విడుదలకు ఒప్పందం

లండన్, జనవరి 17. రోడ్స్ దీవిలో ప్రస్తుతము జరుగు రాజ్యమైన 'ఇజ్రేలీ' ప్రభుత్వమునకు ఈజిప్టు ప్రభుత్వమునకు పాలస్తీనా యుద్ధవిరమణ స్థితిసరిచేయుటకు సంప్రతింపులు జరుగుచున్నవి. ఈ సంభాషణలు సఫలమయినచో అరబ్ సమితికి చెందిన వివిధ రాజ్యముల ప్రభుత్వములు కూడ 'ఇజ్రాయిల్'తో శాంతి రాయబారములు జరుపుట అవసరమను ఆదేశము వెలువడ వచ్చునని జెరూసలెమ్ వార్తలు తెలుపుచున్నవి.

రోడ్స్ దీవిపై "ఇజ్రేలీ ఈజిప్టు" సంభాషణలు సక్రమముగానే జరిగి సంతృప్తికరముగానే సాగుచున్నట్లు గతరాత్రి వార్తలు వచ్చినది. ఐక్యరాజ్యసమితి తాత్కాలిక మధ్యవర్తి రాల్ఫ్ బంచ్‌తో యుద్ధరంగ, ఈజిప్టు ప్రతినిధివర్గములు అంతరంగిక సంప్రతింపులు జరుపవచ్చు.

మిగత అరబ్ రాజ్యములతో కూడ 'ఇజ్రాయిల్' ప్రభుత్వము సంప్రతించగలదని యూదు రాజధాని టెల్‌అవీవ్‌లో విజ్ఞులద్వారా తెలియుచున్నది. ఈవిషయమును అతి గోప్యముగ నుంచుచున్నారు. త్వరలో 'ఇజ్రాయిల్', ట్రాన్స్‌జోర్డాన్ ప్రభుత్వముల మధ్య తప్పక ఒప్పందము కుదరగలదని విశ్వసనీయమైన వర్గముల ద్వారా తెలియుచున్నది.

ఉత్తర నెగెవ్ ప్రాంతములోని ఫలూజా పట్టణమువద్ద యూదుబోనులో చిక్కుబడిన ఈజిప్షన్ సైన్యమును విడుదలచేయు విషయమై ఇజ్రాయిల్, ఈజిప్టు ప్రభుత్వములు ఒక ఒప్పందమునకు రాగలిగినట్లు రోడ్స్ దీవిలోని సమితి కార్యాలయము గత రాత్రి ప్రకటించినది. ఈజిప్టుసేనలు ఫలూజాలో గత అక్టోబరు మాసమునుండి చిక్కుబడి వున్నవి.

పాలస్తీనా తాత్కాలిక మధ్యవర్తి డా॥ బంచ్ న్యాయశాస్త్ర సలహాదారు కాన్‌స్టాంటిన్స్ స్టాక్రోపోలస్ మిగత అరబ్ రాజ్యములన్నీ కూడ 'ఇజ్రాయిల్'తో శాంతి రాయబారములు జరుపవలెనని కోరబడగలదని సిరియన్ ప్రధాని ఖలీద్ ఆల్ అజ్జాంతో అన్నట్లు తెలియుచున్నది. రోడ్స్ దీవిలో యూదు - ఈజిప్టు చర్చలు ఫలించేపక్షమున ఇట్టి రాయబారములు జరుపవలసి వచ్చునట.

యూదులతో సంధి సంప్రతింపుల రాయబారములు జరుపుటకు ఆరబ్ రాజ్యములు ఎంతవరకు సిద్ధముగా నున్నవో తెలుసుకొనుటకై స్టాక్రోపోలస్ ఇటీవల బెరూట్, అమ్మాన్ నగరములకు వెళ్లి లెబనాన్ ట్రాన్స్‌జోర్డాన్ ప్రభుత్వములతో సంప్రతించివచ్చెను. ఈ సంప్రతింపులు ముగిసిన వెనుకనే ఇతడు సిరియాప్రధానితో సమావేశము చిప్పుట జరిగినది.

లెబనాన్ - యూదు ప్రతినిధుల చర్చలు?

లెబనాన్ ప్రతినిధివర్గము రోడ్స్ దీవికి చేర్చుటకు ఐక్యరాజ్యసమితి విమానమొకటి హైఫాలో సిద్ధముగనున్నట్లు తెలియుచున్నది. యూదు లెబనాన్ ప్రతినిధులమధ్య ఉత్తరదిశన ఒకప్రాంతములో ఇప్పుడు సంప్రతింపులు సాగుచున్నవనీ, ఇవి ఫలించదుపక్షమున లెబనాన్ ప్రతినిధివర్గము రోడ్స్‌దీవికి పయనమగుననీ ఇదే వార్త తెలుపుచున్నది.

యూదు-ఈజిప్టు ప్రతినిధివర్గముల సమాలోచనలు రోడ్స్‌దీవిలో ప్రారంభమైనేటికి నాల్గురోజులైనది. ఈ సంప్రతింపులు సామరస్యపూర్వకముగా సాగుచున్నవని విషయజ్ఞుల భావన.

ఈజిప్టు ఋణము

పాలస్తీనాపై జరుగుచున్న దురాక్రమణను తిరిగివేయుటకై ఈజిప్టుప్రభుత్వం 3 కోట్ల ఈజిప్షన్ పౌండ్లను ఋణముచేయదలచినది. దేశప్రజలందరూ ఈ ఋణమునకు విరివిగా సహాయపడవలెనని కోరుచూ ఈజిప్టుప్రభుత్వము ప్రత్యేక విన్నపము చేసినది.

నాన్కింగ్‌నుండి వెళ్లిపోవడానికి చాంగ్ కైషేక్ ఏర్పాట్లు

సన్‌యట్‌సెన్ సమాధివద్ద కడసారి సైనికవందనాలు; రాజకీయనాయకులకువీడ్కోలువిందు

నాన్కింగ్, జనవరి 16: చైనా రిపబ్లిక్ సంస్థాపకుడైన సన్‌యట్‌సేను సమాధివద్దకు ససరివారుడైవచ్చి నేడు చాంగ్ కైషేక్ వందన సమర్పణము గావించియున్నాడు. ఈ ఉత్సవము చాలా రహస్యమైన కట్టుదిట్టములతో జరిగినది.

ఉదయమునుండి నూ ఆ ప్రాంతమునకు పౌరప్రజానీకమెవ్వరినీ రానీయకుండ మిలిటరీబందోబస్తులు చేయబడినవి. చియాంగ్ మందిరమునుండి, ఈ నీలి సమాధివరకునూ గల మార్గమంతయూ సర్వాయుధ సన్నద్ధులైన సైనికులుకాపలా కాయుచుండిరి. మిలిటరీ టాంకులూ, సాయుధ మోటారులూ అచ్చట సైనిక పర్యవేక్షణకొరకు చారుచుతిరి నిలచియుండెను. సంపూర్ణమైన సైనిక దుస్తులు ధరించి చాంగ్ కైషేక్ ఆ మందిరమునకున్న సుదీర్ఘమైన మెట్లనధిరోహించుచుండగా ఇరువైపులకు నిలుచుండి సైనిక వాద్య సమ్మేళనములు మిన్నుముట్టెను. సాయుధ సైనికదళముల దళాలు తరువాతి సమయానికి వందనము అర్పించిరి.

ఆ మందిరము పై భాగమును తన సైనికాగ్రనాయకులతో గబగబా చేరి, అచ్చటనున్న సన్‌యట్‌సేన్ సమాధికి సమ్మానపూర్వకముగా నమస్కరించెను. అటుపిమ్మట సేనాదళములు వందనం చేసి ప్రసంగించెను. ఏమి ప్రసంగించినారో ప్రకటింపబడలేదు ఇది ప్రకటనార్థము కాదని సైనికాధికారులు తెల్పిరి.

ఈ కార్యక్రమము ముగిసినపిదప తిరిగి ఇట్లుదిగి తన పరివారముతో సహా యింటికి వెళ్ళిపోయిరి.

ఇట్టి కార్యక్రమము జరుగగలదని కేవలము ఒక కొలదిగంటలవ్యవధితో మాత్రమే ప్రకటింపబడెను. అదియూ 'సైనిక పర్యవేక్షణగా మాత్రము తెలుపబడెను.'

విదేశీయుల నెవ్వరినీ లోనికి రానియ్యలేదు. ఒక ఆరుగురునూ త్రుమ్మలోనికి ఆ మందిరము పెట్లవరకునూ అనుమతింపబడిరి. అంకొకరు కెమిరాతీయగా, సైనికాధికారులు అట్టి ఛాయాచిత్రములు తీయరాదని అడ్డుపెట్టిరి.

చైనా ప్రభుత్వాధికారవర్గములుమాత్రము ఉపన్నకొలదీ ఛాయాచిత్రములు తీసిరి.

నేటిరాత్రి చియాంగ్ కైషేక్ రాజకీయ నాయకులందరకూ ఒక విందు జరుపుచున్నాడు. ఇది వేరొక వీడ్కోలు సభ

(2-వ పేజీ చూడుడు)

డర్బాన్ చిత్రహింసలకు సర్దార్ పటేల్ ఆందోళన

దక్షిణాఫ్రికాపౌరులకురాష్ట్రపతిసలహా

బార్డోలీ, జనవరి 16: ఆఫ్రికా దేశీయులు- డర్బానులో నున్న భారతీయుల యింట్లపై దండెత్తివారిని చిత్రహింసలు బెట్టి హత్యలు గావించిన విషాద గాథకు భారతఉపప్రధాని సర్దార్ పటేల్ మిగుల ఆందోళనను వెలిబుచ్చిరి.

సర్దార్ వల్లభాయి పటేలుగారు నేడిచ్చిన, వేర్కి, మాధీ ఆశ్రమముల విద్యార్థుల సంయుక్త సమావేశమునందు ప్రసంగించుచూ, "తమ మాతృదేశమునకు స్వాతంత్ర్యము లభించియున్ననూ, సోదర భారతీయులూ యీ దూరదేశములందు ఇట్టి అగచాట్లకులోనగుచుండుటమిగుల సంతాపకరముగా నున్నది" అనిరి. "భారతదేశము ఆఫ్రికాతోపాటు కామన్వెల్తులో సమాన ప్రతిపత్తి ననుభవించుచున్న సభ్యత్వము గల్గియుండియు, ఇట్టిదారుణ చర్యలకు గురియగుట మరింత హృదయవిదారకమగుచున్నది.

"భారతజాతీయపతాక యేగడ్డపై ప్రప్రథమమున అహింసా వ్రతము ను సాధించియున్నాడో అదేగడ్డపైన ఆయనబిడ్డలకు ఇట్టిదుర్గతి గల్గుట యెంతో విషాదకరము. నాదు ముక్తిహోమ తుమ్ముడుగుచ్చుట సాధించిన కార్యక్రమము ప్రపంచచరిత్రయందు నెరుగనిశిలాక్షరములు. ఈ విషాద సంఘటనలబట్టి చూచిన అహింసావ్రతము పట్ల మహాత్ముని కున్న అభిప్రాయములను భారతీయులింకనూ తేటతెల్లముగ గ్రహింపలేదని తెలుచున్నది. సంపూర్ణమైన అహింసావిధానము నవలంబించి కార్యసాధనకు మొనరించుటకు అవకాశము తప్పినప్పుడు, పిరికితనముగా మాత్రము ప్రవర్తింపరాదని మహాత్ముడు చెప్పిన విషయమును వారు సరిగా గ్రహించినట్లు లేదు".

రాష్ట్రపతి పట్టాభి హెచ్చరిక

చెన్నపట్నం, జనవరి 17: "ఆఫ్రికన్‌లకూ భారతీయులకు మధ్య కలహాలు జరిగితే అవి ఇరువురికీ సామాన్య శత్రువు (శ్వేతజాతి నిరంకుశత్వం) గాఉన్న వారినే బలపరచగలవు. అందు వలన డార్బాన్ కల్లోలాలు అటువంటి పరిణామాలను తీసికురాకుండా ఆగిపోగలవని ఆశిస్తున్నాను." అని కాంగ్రెస్ అధ్యక్షుడు డా॥ పట్టాభి సీతారామయ్యగారు నేడు ఎస్పానియోలేడ్ ప్రెస్ ప్రతినిధి సందర్శింపగా సుడిపెను.

"డర్బాన్ కల్లోలం, భూకంపము, తుఫాను మొదలైన ప్రకృతి విపరీతాలవంటిదని అనుకోవచ్చును. వీటివలన, శాంతి, సామరస్యములను సాధించుటకు విశ్వప్రయత్నములను చేయవలసివచ్చును. అయితే, ఇది కేవల ప్రమాదజనితము కాకపోయిన యెడల, ప్రక్షోభకులు ఇరువురు గనూ, పరతోనూ విజృంభించుటకు తగినంత కారణము, అడుగున ఉండి యుండవలెను. ఆఫ్రికాలో నివసిస్తున్న భారతీయులకు, ఆదిమవాసులకు మధ్య ఎంతో కాలంనుండి వస్తున్న సఖ్యత, సౌహార్దములు ప్రజాస్వామి కోద్యమమునకు దోహదకారులుగా ఉంటున్నవి. ఈ ఇరువురికీ మధ్య స్పర్థలు, కలహాలు బయలుదేరితే అవి ఇరువురికీ సామాన్య పత్యర్థిగా ఉన్నవారినే బలపరచగలవు కనుక, డర్బాన్ సంఘటన ఆ విధంగా పరిణమించకుండుటకు ఆశిస్తున్నాను." అని వారు చెప్పిరి.

నిర్బంధంలో ఉ ఇండొనీసియా నాయకు

బటేవియా, జనవరి

డొనీషియా రిపబ్లికుకు మహమ్మదు హట్టాకు స్నేహమిగిలినఅయిదుగురు నాయకులకున్నూ స్వేచ్ఛా సౌకర్యములు కల్పించుటకు అనుజ్ఞ పొందిన ఇద్దరు డచ్చి అధికారులు నేడు విమానములపై బటేవియాకు బయలుదేరిపోయిరి.

అరుగురు ఇండొనీసియా నాయకులను నిర్బంధములో సందర్శించిన పాశ్చాత్య సామరస్యసంఘమువారు, ఇండొనీసియా నాయకులు ఒక కొండమీద ఏకాంతముగనున్న ఇంటిలో రెండు గంటలదుంచబడిరనియు, వారిళ్ళకును, కిటికీలకును తీగెవలె అమర్చబడెననియు, ఇంటిబయట పహారా ఉన్నదనియు, ఫైదీలుకదాచితుగా పహారా వారివంట ఇంటికప్పు పైకిపోవ అనుమతించబడుచున్నారనియు రిపోర్టు వ్రాసిరి.

రాజకీయ కార్యకలాపములు వర్జించవలసిన ఇండొనీసియా నాయకులు లిఖితపూర్వకముగా వ్రాసియిచ్చినచో, వారిని నిర్బంధమునుండి తొలగించి బంగాళాదీవికి స్వేచ్ఛగా తిరుగనిచ్చెదమనియు, వారి కుటుంబములను వారివద్దకు తెచ్చెదమనియు డచ్చివారు తెలుపగా ఇండొనీసియా నాయకులు ఈ పరతు నిరాకరించిరి.

తాత్కాలిక ఫెడరలు ప్రభుత్వము స్థాపించుటకు గాను నిర్బంధమునందున్న నాయకులును కలిసి మాట్లాడుటకు ఇండొనీసియా ఫెడరలు రాష్ట్రాలకు అగ్రనాయకులు ఒక సంఘమును నియమించినట్లు నిన్న ప్రకటించబడెను.

'నాయకులు ఇక దేశఆర్థిక పునరుద్ధరణకు పూనుకోవాలి'

అశోక మెహతా ఉపన్యాసం

(స్వకీయ విలేఖరి)

సికందరాబాద్, జనవరి 16. 'ప్రస్తుత సాంఘిక ఆర్థికవ్యవస్థ నాశనకారుమీద ఆధారపడినది సమాజస్థాపకులు, కార్మికులు, రైతులు, ఘనులు తమపేరని, వాటివలన తమకు కలుగనున్న ప్రయోజనము కలుగునని అనుకొనగలిగిన నాడు కాని ఉత్పత్తి అధికముకాదు' అని సోషలిస్టుపార్టీ ప్రముఖుడు శ్రీ అశోక మెహతా నేడు హైదరాబాదులో సోషలిస్టు పార్టీ ఆధ్వర్యమున జరిగిన బహిరంగ సభలో ఉపన్యసించుచు నుడివెను.

హైదరాబాదునుసరించి మాట్లాడుచు ప్రయత్నం ఇట్లనెను. ఎట్టకేలకు ప్రజలు నిజాం నిరంకుశత్వముపై విజయము మొందిరి. ఎట్టకేలకు ప్రజాస్వామ్యపరిపాలనమార్గమును స్థాపించుటకు వేరొక ప్రయత్నము ఆక్కడ జరిగెను. నిజాముడు ఇకపై ఏవిధముగానూ పెద్ద పెద్ద ముప్తులను చెప్పించరాదు. సంస్థాన ప్రజానీకము ఎదుర్కొనుచున్న ప్రధాన సమస్యలను పరిష్కరించుటకు ఈ సంస్థ పక్షములు రాష్ట్రపరిపాలనకు వాయిదా పడు రాష్ట్ర రైతు, కార్మికులు సంఘటితమై కలసినవని, బాధ్యత బాధ్యతగల అంశ

(3-వ పేజీ చూడుడు)

జలాంతర్గాముల ప్రాధాన్యత

అమెరికా నౌకాకార్యదర్శి జోస్యం

వాషింగ్టన్, జనవరి 16: నీటి మీద ఓడలలోఉండి యుద్ధంచేసుకోవడం ఇదివరకు ఎంత పరిపాటియైనదో ఇకమీద నీటిలోపల నూ పర్ సబ్మరైన్లలో ఉండి యుద్ధంచేసుకోవడం అంత పరిపాటి కాగలదని అమెరికా నౌకాకార్యదర్శి జాన్ సుల్లివన్ జోస్యముచెప్పెను.

"నీటిలోపల ఎంతకాలమైనా అవిచ్ఛిన్నంగా ప్రయాణించగల జలాంతర్గాములను నిర్మించడం అసాధ్యంకాదని ఇటీవల జరిగిన పరిశోధనలవల్ల తేలింది. అమెరికా నిర్మించుకున్న జలాంతర్గాములన్నిటిని అగ్రాతాతంగా పునర్నిర్మించవలసి అవసరమున్నది."

అమెరికా నౌకాబలం గురించి విచారిస్తూ వున్నదని కార్యదర్శి తన వార్షిక నివేదికలో తెలియజేసినట్లు

గంటల పంచాంగం

సర్వధారి సం॥ పౌష బు॥ చవితి 1949 సం॥జనవరి 18 మంగళవారం
మం॥ తిథి ప.8-23 పూర్వాహ్ణ 9-36 వర్జ్యం ఉ 7-2 ల 8-29 కు.

బు॥ పంచమి జనవరి 19 బుధవారం
బు॥ పంచమి స12-40 ఉ॥ సా7-41వర్జ్యం రా 3-11 ల 1-41 కు.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ పౌష బు॥ చవితి
మంగళవారం

డర్బన్ హత్యలు

దక్షిణ ఆఫ్రికాలో గతవారము ప్రారంభమైన అంతర్జాతీయ సాయుధ సంఘర్షణకు హేతువేమైనప్పటికిని యూనియన్ ప్రభుత్వము ఆ విషయ సంఘటనలకు పూర్తి బాధ్యత వహింపవలసి యుండును. భారతదేశమున రెండు సంవత్సరముల క్రితము జరిగిన మతకల్లోలమును పురస్కరించుకొని ఐక్య రాజ్య సమితి సమావేశములందు భారత ప్రభుత్వమును అవహేళన చేసిన దక్షిణాఫ్రికా యూనియను ప్రతినిధులు తమ దేశములో సంఘటిల్లిన అమానుష రాక్షసకృత్యముల వెబ్బు సమర్థించుకొందురో చూడవలసి యున్నది. డర్బన్ హత్యలకు నిఖిలప్రపంచము నివ్వెరపోయినది. సభ్యతా ప్రపంచము ఈ భీభత్స హత్యలను ఖండించినది. కాని ఈ విషాద సంఘటనలకు బాధ్యులైన పక్షపాతులు ఇందుకు అధిగమించుటకు గాని, ఈ జాతి చెప్పిరి. చానమునకు ప్రజాసామాన్య జాగ్రత్తలు సానుభూతిని గాని విభజన జ[illegible] పిరి ఉసెక్షి తమ [illegible]ము సిద్ధించినదను సంతృప్తికి నిదర్శనమే.

స్మట్స్ మార్షల్ స్మట్స్ నే వెంత ఛేదపడినను, మలాన్ ప్రభుత్వ విధానము నెంత నిశితముగ విమర్శించినను జాతి విద్వేష విధాన ఫలితమైన ఈ అంతర్జాతీయ సంఘర్షణకు తమ విధానము కూడ కొంతవరకు దారిచేసెననిన్నైనను గుర్తించవలసియుండును. ఒక జాతిని మరొకజాతినుండి వేరుచేసి ఆఫ్రికాదేశీయుల ఐక్యత సాధ్యముగా కుండ చేయుటకు స్మట్స్ మార్షల్ స్మట్స్ 'మాలపల్లి' శాసనము చేసెను. శ్వేతజాతి యాధిక్యతను స్థిరపరచెను. ఆ మార్గమును అనుసరించిన చేరగల గమ్యస్థానము మేడియోవర్యాలో మాత్యము చూపినవి. దక్షిణాఫ్రికాలో భారతీయ అనుభవిచుచుండిన వన్న నిచక్షణ విధానము అంతర్జాతీయ అశాంతికి దారితీయగలదని భారత ప్రభుత్వము ఐక్యరాజ్యసమితికి విన్నవించుకొనుట చేసినప్పుడు సమితి తగిన, అవసరమైన చర్యలు తీసుకొనియుండిన ఈ అంతర్జాతీయ సాయుధ సంఘర్షణలు నివార్యమైయుండెడివి. ఈ సంవత్సరము పారిస్‌లో సమావేశమైనపుడు కూడ సమితి ఈ సమస్యకాశమును ఇచ్చికముగ వమలుకొనెను. తిరిగి న్యూయార్క్‌లో సమావేశమైనపుడు ఈ సమస్య ప్రాధాన్యతను [illegible] తదుపరి చిహ్నముల [illegible] చర్యలను తీసుకొనుట అవసరము.

ఉపేక్షణలను, సకాలములో అవసరమైన చర్యలు తీసుకొనక పోయిన ముందు రాగల ప్రమాదమును ప్రోత్సహించినట్లే నిస్పష్టముగ వెల్లడించెను. "ఇట్టి విద్వేష పూరితులైన వ్యక్తులు అధికారములో ఉండుటవలన యూరపీయనులకు యూరపియ నేతరులకు మధ్య ఏర్పడిన అఖాతము మరింత దుస్తరముగ తయారైనది" అని బ్రిటిష్ కార్మికపక్ష మాజీ అధ్యక్షుడు ప్రకటించెను. మాజీప్రధాని ఫీల్డు మార్షల్ స్మట్స్ "ప్రభుత్వ మీ నాడు రాజీయుచున్న ఈ చిన్న నిప్పు కణము అనతికాలములో దావానలముగ ప్రజ్వలించి దేశమంతట వ్యాపింపగలదు" అని హెచ్చరించెను.

ఈ సమస్యాపరిష్కారమునకు, ఈ ప్రమాద నివారణకు ఫీల్డు మార్షల్ స్మట్స్ ప్రతిపాదించిన సూచనలు ఎంతమాత్రం ప్రయోజనకరము కావు. దక్షిణాఫ్రికా దేశీయులు, అచట స్థిరపడిపోయిన భారతీయులు తమఉభయుల అపేక్షలు ఒక్కటేనని, తమ హక్కులు భిన్నమైనవి గావని వాటిని సాధించుకొనుటకు ఇరువురు ఐక్యమై శ్వేతజాతి యాధిపత్యమును అంతమొందించుటకు సమష్టికృషి చేయుట అవసరమని గ్రహించినప్పుడే మలాన్ ప్రభుత్వ జాతి, వర్ణ విచక్షణ విధ్వంసము విస్తారమై, నిష్ఫలమై పోగలదు. అట్టి ఐక్యతను, అసాధ్యము చేయుటకే మలాన్ ప్రభుత్వము అధికారములోనికి వచ్చినది మొదలు ప్రయత్నించుచుండెను. ఆ ప్రయత్నము ఫలితమే డర్బన్ హత్యలు.

యూరపియనులు దక్షిణ ఆఫ్రికాకు వలసవచ్చిన ఆరంభదశలో భారతీయులు కూలిపనికి వెళ్లిరి. అప్పటిలో దేశీయులకును ఆఫ్రికనులకును పరిగణింపతగినంతపోటీ లేకుండెను. క్రమముగ భారతీయులు కష్టించి తమ ఆర్థికస్థితిని చక్కబరచుకొనిరి. ఇది ఆఫ్రికనులకు కన్నెర్రఅయినది. ఈ అసూయాభానమును యూరపియనులు ప్రోత్సహించిరి. కాని వాస్తవమునకు ఇరువురి కష్టఫలితములననుభవించుచున్నది యూరపియనులే. భారతీయులు చైతన్యమును పొందినందున, ఇపుడు వారి యవసరము తీరిపోయినందున యూరపియనులు ఆఫ్రికనుల 'చేర'దీసి భారతీయుల "నిర్మూలనము" చేయ సంకల్పించిరి. "విభజించి పాలించు" అను సామ్రాజ్యవాదుల దమన నీతిని వీరనుసరించుచుండిరి. ఈ సత్యమును గ్రహింపకున్న ఆఫ్రికనులు శాశ్వత బానిసత్వమునే అనుభవింపవలసియుండును. సామ్రాజ్యవాదుల లక్ష్యసాధనకు పరికరములగుట ప్రమాదకరమేనని భారతీయ ముస్లింలు గ్రహించినట్లు వీరును గ్రహించిన, "సేపము ఉండగనే ఇల్లు చక్కబెట్టుకొనుట" సాధ్యమగును.

ఈజిప్టులో అంతరంగిక అశాంతి

లండన్, జనవరి 16: అంతరంగిక అశాంతిని అణచి వేయుటకు ఈజిప్టు బ్రిటిషు సైనికసహాయము అర్థించినదని, 1936 నాటి ఆంగ్లో-ఈజిప్టు ఒడంబడికప్రకారమే ఈజిప్టు సహాయము కోరుచున్నదని లండన్ పత్రిక నేడు ఒకప్రకటన చేసినది. ఇది యథార్థమని ఒక బ్రిటిషు ఉద్యోగి వెల్లడించుచున్నాడు. ఇజిప్టు యాదుసేనలు తమ భూభాగము లోనికి వచ్చుకొనివచ్చినప్పుడే బ్రిటిషు సైనికసహాయము అర్థించు ఈజిప్టు, అంతరంగిక అశాంతిని అణచుటకు సహాయము అర్థించుటకు అనుబంధమైన విషయము.

[illegible] పరిస్థితి యిలా కొనసాగుతూ ఈజిప్టు ప్రభుత్వము బ్రిటిషు సైనికులకు ఈజిప్టు నుండి వెళ్లవలసిందిగా ఆజ్ఞాపించినట్లు ఇచ్చిన తరువాతనే సాయుధపడగలవు. యుద్ధవిరమణ ఒడంబడిక లేదో సూత్రములపై జరిగినవి అను విషయమై కొన్ని సంశయములు ఏర్పడినట్లున్నది. ప్రభుత్వమునకు కమిషన్ వారు స్పష్టపరచినట్లుగా యీ సమస్య సమసిపోవలసినదే గాని యుద్ధ విరమణ సంధి పరతులు లక్ష్యపెట్టి గ్రహించకపోవు.

(1) సంస్థానభూభాగంలో యాదృచ్ఛికపాకిస్థాన్ సైన్యము, భారతసైన్యంలో కాశ్మీరు ప్రజా ఉపసంహరణ కావలెను. ఈ రెండు పక్షముల సేనలు, ఏకకాలమున, ఉపసంహరించుటకు, ఉత్తరు అధికారి వేశ ప్రభుత్వ! సర్వసేనానులతో ఒక యేర్పాటు చేసెదమని, కమిషన్ వారు 48 ఆగస్టు 27 న తేదీన పాకిస్థాన్ ప్రభుత్వమునకు తెలియజేసిరి. యుద్ధవిరమణ సంధి అమలులో నున్న కాలములో, సంస్థానాంతర్గత ప్రదేశరక్షణ అవసరమైనంతే కన్న పరిమితులలోనే, భారత సైన్యములు సంస్థానమందుండు.

(2) పాకిస్థాన్ సర్వసేనాధిపతి యాజమాన్యమున పోరాడు సైన్యముల ఆక్రమణ క్రిందనున్న సంస్థాన భూభాగమంతయూ, అనగా కాశ్మీర్ సేనల ఆక్రమణ క్రిందనే ఉండునని, 1948 సెప్టెంబర్ 19 న తేదీన వ్రాసిన లేఖలో కమిషన్ వారు పాకిస్థాన్‌కు విశదపరచిరి. అనగా యీ సమస్య సమసిపోవలసినదే గాని, లేక వాటిచే ఆయుధ విసర్జన చేయించవలెననిగాని, ఆగస్టు 13 న తేదీ తమ తీర్మానము సంకల్పించుటలేదని కమిషన్ వారు స్పష్టముగా చెప్పిరి.

3. సంస్థాన వాస్తవ్యులుగానటువంటి పోరాటయోధులు సంస్థానములో ప్రవేశించినటువంటి, కొండజాతులవారిని పాకిస్థాన్ పౌరులను, ఉపసంహరించే విషయంలో శక్తివంచనలేకుండా కృషిచేయుచున్నట్లు పాకిస్థాన్ ప్రభుత్వం ఒప్పుకొన్నది.

4. కాశ్మీర్ సమస్యకు తుదిపరిష్కారం సాధ్యపడే ఈ లోపున, పాకిస్థాన్ సేనలు భూభాగమును, స్థానిక అధికారులు, కమిషన్ పర్యవేక్షణక్రింద, పరిపాలన చేయుదురు. స్థానిక అధికారులనగా అజాద్ కాశ్మీర్ ప్రభుత్వమేనని కమిషన్ వారు విశదపరచిరి. పర్యవేక్షణ అనగా పరిపాలనే కమిషన్ అదుపులో గాని తనిఖీక్రిందగాని ఉండుటగా రు. యుద్ధవిరమణను స్థానికఅధికారులు ఉల్లంఘించకుండా చూచుటే దీని ఉద్దేశ్యమని కమిషన్ వారు స్పష్టపరచిరి. ప్రస్తుతం పాకిస్థాన్ ప్రభుత్వ పొలిటికల్ ఏజెంట్ పరిపాలనక్రిందనున్న గిల్జిత్, పరిపాలనపై తమ పర్యవేక్షణ ఉండదని, స్థానిక అధికారులు పరిపాలనక్రిందనున్న భూభాగములోని, మహారాజా ప్రభుత్వము, సివిల్, మిలిటరి ఉద్యోగులనుపంపి జోక్యము కల్గించుకొనుట, ఏ పరిస్థితులలోనూ సహించుగనుని, గూడా కమిషన్ వారు స్పష్టపరచిరి.

(5) సంస్థాన శాంతిభద్రతలు పరిరక్షింపబడునని, సంస్థాన ప్రజల యాధిపత్యమందు హక్కులు కాపాడబడునని, జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం బహిరంగముగా ప్రకటించునట్లు చేయుటకు భారత ప్రభుత్వం ఒప్పుకొన్నది. అజాద్ కాశ్మీర్ ప్రభుత్వం గూడా యిటువంటి ప్రకటనచేయుట అవసరమని కమిషన్ వారి అభిప్రాయం.

(6) ఒడంబడిక మూడవభాగము, జనవాక్య నిర్ధారణకు సంబంధించినది.

జనవాక్య నిర్ధారణ విధానమునకు సంబంధించినంతవరకు తమ ప్రతిపాదనలను యథాతథంగా అంగీకరించవలసినదే నని, ఉభయ ప్రభుత్వములకు అంగీకారయోగ్యమైన సవరణలేమైనా ఉంటే వాటివిషయం ఆలోచించెదమని, డా॥ లాజానో డిసెంబర్ 24,25 వ తేదీలలో పాకిస్థాన్‌తో జరిపిన సంప్రదింపుల సందర్భములో తెలిపెను.

(7) జనవాక్య నిర్ధారణ ప్రతిపాదనలలోని ముఖ్యాంశములు.

జమ్మూ కాశ్మీర్ సంస్థానము పాకిస్థాన్‌లో చేరునదీ లేక భారత యూనియన్‌లో చేరునదీ ప్రజాస్వామ్యసూత్రబద్ధముగా, స్వేచ్ఛాపూర్వకమైన నిష్పాక్షికమైన జనవాక్యముద్వారా నిర్ధారించబడును. జనవాక్యనిర్ధారణ ఫలితమునుబట్టి, జమ్మూ కాశ్మీర్ సంస్థానం యావత్తు ఏదో ఒక అధినివేశములో చేరిపోవలసినదేనని, కమిషన్ జనవాక్య నిర్ధారణ పథకంయొక్క ఉద్దేశ్యం కాశ్మీర్ కమిషన్ సమ్మతిమైన సర్వరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి జనవాక్య నిర్ధారణ కార్యక్రమ నిర్వహణకు ఒక ఉద్యోగిని నియమించును. ఈ ఉద్యోగిని ఎంచుకొనుచందర్భములో, పాకిస్థాన్ భారత ప్రభుత్వములతో సమాలోచించుట జరిగినప్పటికి, తుదినిర్ణయం సమితి ప్రధానకార్యదర్శి దేనని, డా॥ లాజానో, పాకిస్థాన్ ప్రభుత్వమునకు స్పష్టపరచెను. ఈ ఉద్యోగిని, జమ్మూ కాశ్మీర్ సంస్థానం, నియామించుట లాంఛన మాత్రమేనని, అంతర్జాతీయంగా ఆయన ఖ్యాతిగలవాడై యుండునని లాజానో తెలిపెను.

జనవాక్య నిర్ధారణ కార్యక్రమమును నిర్వహించుటకు అవసరమైన అధికారములన్ని, సంస్థానప్రభుత్వమునుండి యీయన పొందును, అనగా యీజనవాక్య నిర్ధారణకు యేయేఅధికారములు అవసరమని తనకు తోచునో, వాటన్నింటిని ఇలాయించగలడని, ఆయన ఇలాయించే అధికారములు, సంస్థానప్రభుత్వమునుండి పొందినవని మాత్రము తలంచవలెనని, జనవాక్యనిర్ధారణ కార్యక్రమమును యేర్పాటుచేయుట, దానిని నిర్వహించుట విషయములో బాధ్యత యాపత్తు యీయనదేనని, డా॥ లాజానో విశదపరచెను.

జనవాక్యమును నిర్ధారించుటకు కమిషన్‌వారు సూచించిన కాలనిర్ణయపట్టీ:

ఏ) కమిషన్ ప్రతిపాదనలను అంగీకరించిన తరువాత వీలైనంతత్వరలో, జనవాక్యనిర్ధారణోద్యోగి నియమింపబడును.

బి) నియోగింపబడిన అనంతరం వీలైనంత త్వరలో, ఈ ఉద్యోగి, జనవాక్య నిర్ధారణ సమస్యను పరిశీలించుచూ, తనకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకొనును.

సి) యుద్ధవిరమణ ఒడంబడికపై సంతకములు పెట్టిన పిమ్మట, ఆగస్టు 13 వ తేదీ తీర్మానము లోని రెండవ భాగము సమ్యముగా అమలుచున్నదని కమిషన్‌వారు సంతృప్తి చెందిన తరువాతనే. జనవాక్య నిర్ధారణ విధానములను గురించి చర్చ జరుగును.

(డి) యుద్ధ విరమణ అమలు జరిగిన పిదప, జనవాక్య నిర్ధారణోద్యోగి నియామకం, ఆయన పదవీస్వీకరణ జరుగును.

జనవాక్య నిర్ధారణకు యేర్పాట్లన్నీ పూర్తి అయిన పిదప ఓటింగ్ జరుగును.

(ఇ) ఆగస్టు 13 న తేదీ తీర్మానంలోని ఒకటవ, రెండవ భాగములు అమలుజరిగి, శాంతపరిస్థితులు ఏర్పడి యేర్పడినపిమ్మటనే, భారత ప్రభుత్వముతోనూ, అజాద్ కాశ్మీర్ ప్రభుత్వముతోను సమాలోచించి, జనవాక్య నిర్ధారణోద్యోగి కాశ్మీర్ కమిషన్ అజాద్ కాశ్మీర్ సేనలు, భారత సేనలు యొక్క డెక్కడికి పోవలెనో నిర్ణయించును. యుద్ధ విరమణ సరిహద్దుకు ఉభయపార్శ్వముల వున్న సేనలలో చాలా భాగము తగ్గించి, వాటిచే ఆయుధ విసర్జన చేయించుటకు తమ సంకల్పమని డా॥ లాజానో తెలిపెను.

(యఫ్) కల్లోల కారణంగా సంస్థానమును వదలి వెళ్లినవారంతా యథేచ్ఛగా మరలివచ్చి, తమ తమ హక్కుల నమభవించవచ్చును. కాందిశీకులుగ వెళ్లినవారు సంస్థానమునకు మరలివచ్చుటకు తోడ్పడే నిమిత్తం, పాకిస్థాన్‌లో ఒకటి, భారతదేశంలో ఒకటి, మొత్తం రెండు ఉపసంఘములను లోర్పాటుచేయవలెనని కమిషన్ వారి ఆలోచన.

(జి) సంస్థాన వాస్తవ్యులు కానివారు సంస్థానమును వదలి వెళ్లవలసిన పద్ధతిని, పాకిస్థాన్ భారతప్రభుత్వములతో సమాలోచించి జనవాక్యనిర్ధారణోద్యోగి నిర్ణయించును.

(హెచ్) సంస్థానంలో సంపూర్ణమైన స్వేచ్ఛ, చట్టబద్ధమైన రాజకీయ వ్యవహారములకు, పత్రికా స్వాతంత్ర్య వాక్స్వాతంత్ర్యము, రాకపోకల స్వేచ్ఛ రాజకీయఖైదీల విడుదల అల్పసంఖ్యాకుల రక్షణ యీమున్నగు నన్ని ఉండుటకు, జనవాక్య నిర్ధారణోద్యోగితో కలిసి, సంస్థాన ప్రభుత్వం పనిచేయును.

జనవాక్య నిర్ధారణము గిసినదిపై, ఫలితమును జనవాక్యనిర్ధారణోద్యోగి పైకాశ్మీర్ కమిషన్‌కు నివేదించును. జనవాక్యం, నిష్పాక్షికమైనదీ లేనిదీ కమిషన్ వారు భద్రతామండలికి ఎరుక పరచెదరు.

(8) 48 ఆగస్టు 18 తేదీ తీర్మానమును 49 జనవరి 5 తేదీ పాకిస్థాన్‌లో ప్రభుత్వం ఆమోదించిన వాటిని అమలుపరచుచున్నందులకు గల కారణమేదో, పై అంశములను బట్టి స్పష్టపడును.

1948 ఆగస్టు 13 తేదీ 1949 జనవరి 5 తేదీ తీర్మానములలో పేర్కొన బడిన పరతులకుగాని, ఈమరతులకు సంబంధించి, పాకిస్థాన్ ప్రభుత్వమునకు తెలిపిన విశదీకరణలకుగాని భిన్నముగా, యే అభిప్రాయములను, స్పష్టీకరణలకు సూచించినప్పటికీ వాటిని తామ బద్ధురాలై ఉండేదేనని పాకిస్థాన్ ప్రభుత్వం యిందు మూలముగా స్పష్టపరచుచున్నది.

1948 డిసెంబరు 25 న పాకిస్థాన్ విదేశాంగశాఖ వ్రాసిన లేఖ ఇట్లున్నది.

"మహాశయా,

కమిషన్‌వారు ఆగస్టు 13 న చేసిన తీర్మానమును విశదీకరించుచున్న కొన్ని ప్రతిపాదనలను చేర్చి డా॥ లోర్బెల్ డిశంబరు 11 న వ్రాసిన లేఖను నేను పరిశీలించితిని. ఈ ప్రతిపాదనలను, వాని లోకొన్ని అర్థము కాని అంశములకు మీరు పంపిన వివరణమును పాకిస్థాన్ ప్రభుత్వము జాగ్రత్తగా ఆలోచించినది.

జనవాక్య నిర్ధారణ జరుగుటకు ప్రాతిపదిక సూత్రము లెట్లుండవలెనో, అది స్వేచ్ఛగా, నిష్పక్షపాతముగా జరుగుట కెట్టి నిబంధనల నమలుచేయవలెనో కమిషన్‌వారికి మేము ఇదివరకే చెప్పియుంటిమి. వానిని క్లుప్తముగా నేను కడంబరు 28 వ, డిసెంబరు 5 వ రెండు లేఖలలో మీకు తెలిపియుంటిని.

స్వేచ్ఛగా, నిష్పక్షపాతముగా జనవాక్య నిర్ధారణ జరుగుట కెట్టి పరిస్థితులు అవసరమని పాకిస్థాన్ తలచుచున్నదో, వానిని కల్పించుటకు మీరు విశదీకరించిన కమిషన్ ప్రతిపాదనలు తగియుండవలెనని లేదని అంగీకరించవలసియున్నది. కాని, జనవాక్య నిర్వాహకునికి అతడు అవసరమని తలచిన సర్వాధికారములను ఇచ్చి నిష్పక్షపాతమైన ఫలితములను సాధించుటకు కమిషన్ ప్రయత్నించుచున్నదని పాకిస్థాన్ గ్రహించి యున్నది.

కమిషన్‌వారి ప్రతిపాదనలు వాని లక్ష్యమును సాధింపవలెనన్న జనవాక్య నిర్వాహకుడు అంతర్జాతీయంగా పెద్ద పలుకుబడి, శంకింపవీలులేని గుణములు, సామర్థ్యము కలవాడై యుండుట అత్యవసరము.

కమిషన్ ప్రతిపాదనల ననుసరించి జనవాక్య నిర్ధారణజరిపించుటలో వచ్చే మహత్తర బాధ్యతల నన్నిటిని అతి సమర్థతతో నిర్వహింపగల వాడనే ఐక్యరాజ్య ప్రధాన కార్యదర్శి, కమిషన్‌వారు నియమింపగలరని పాకిస్థాన్ ప్రభుత్వము నమ్మచున్నది.

కమిషన్ వారు చేసిన ప్రతిపాదనలు సంపూర్ణముగా గాని సంతృప్తికరముగా గాని లేకున్నను, కాశ్మీర్ వివాదము పరిష్కరించుట ద్వారా అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడు నుద్దేశ్యముగల పాకిస్థాన్ ప్రభుత్వము మీరు విశదీకరించిన కమిషన్ వారి డిసెంబరు 11 తేదీ ప్రతిపాదనలు తాను అంగీకరించినట్లు మీకు తెలుపవలెనని మమ్ము కోరినది.

జ. ఫ్రు ల్లా ఖాన్,
పాకిస్థాన్ విదేశాంగ, కామన్వెల్తు వ్యవహారముల శాఖ.

కమిషన్ సభ్యుడు డా॥ ఆర్చెడో లాజానో తమ డిసెంబరు 11 ప్రతిపాదనలను విశదీకరించెను.

"జనవాక్య నిర్ధారణకు సంబంధించి సంతృప్తికరమని నిర్వహింపబడవలసిన విధానమును ఈ ప్రతిపాదనలు నిర్వచించుచున్నవి. ఈ ప్రతిపాదనలు ఒక మొత్తముగా అంగీకరింపబడవలెను. ప్రతిపాదనలలో ఏవైనా మార్పులు చేయవలసియున్నా, లేక ఎదురు ప్రతిపాదనలు చేయబడినా వాటిని ఆలోచించుటకు కమిషన్ సిద్ధముగానున్నది. ఈ ప్రతిపాదనలకు సూచింపబడే సవరణలుగాని, అదనపు అంశములుగాని కమిషన్‌వారిచేత పాకిస్థాన్ ఇండియా ప్రభుత్వములచేత అంగీకరింపబడినవనేగాని చేర్చుకోబడవు.

క్లాజు ఎ:—1948 ఆగస్టు 13 నాటి కమిషన్ తీర్మానము వారిచ్చిన విశదీకరణము, వివరణములు దృష్ట్యా అమలు చేయబడును.

క్లాజు బి:—(1) ప్రతిపాదనలు అంగీకరింపబడినవెంటనే సాధ్యమైనంత త్వరలో జనవాక్య నిర్వాహకుడు నియమింపబడును. (2) నిర్వాహకుని విషయమై ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వములతో ఆలోచింపబడును. కాని అంతిమ నిర్ణయమును ఐక్యరాజ్య కార్యక్రమ కమిషన్‌వారితో ఆలోచించినమీదట వెల్లడించును. (3) "జనవాక్య నిర్వాహకుని జమ్మూ, కాశ్మీర్ ప్రభుత్వము అధికారపూర్వకముగా నియమించును" అనుటలో అతడు కాశ్మీర్ ప్రభుత్వోద్యోగిగా ఉండుననిగాని, దానిచెప్పు చేతలలో ఉండునని కాని అర్థముకాదు.

చాంగ్ కైషేక్ ఏర్పాట్లు

(1 వ పేజి తరువాయి)

వేశముకావచ్చునని పలువురు తలంచుచున్నారు.

చైనా ప్రభుత్వమునకు సంబంధించిన సైనికదినపత్రిక చియాంగ్ త్వరలో చెకియాంగ్ రాష్ట్ర ఈశాన్య భాగమందున్న తన స్వగ్రామమైన ఫెంగ్ చువా పట్టణమునకువెళ్లి అచ్చట, తన పూర్వపురుషుల సమాధులను దర్శించి వందనములను సమర్పింతురని ప్రకటించియున్నది.

ఇది యిట్లుండగా కమ్యూనిస్టు నాయకుడు జనరల్ చెన్ నాయకత్వమున నడచుచున్న 7 వ కమ్యూనిస్టు దళము పెంగ్‌పూ పట్టణమునకు 3 మైళ్లు చేరువకు సమీపించినది. నాన్‌కిన్ రాజధానికి 110 మైళ్ళ ఉత్తరముగా నెలకొల్పబడిన హ్వాయినదీ రక్షణ శ్రేణిలో నిది ప్రధానమైన కీలకస్థానము. స్థాయంత్రమునసరికి పట్టణము ఆక్రమింపగలదని తెలియుచున్నది.

ప్రభుత్వ సేనలు కడచిన రాత్రియే పెంగ్‌పూను ఖాళీ చేసినవి. కాని ఆచళములు చక్రబంధమునందు చిక్కుబడిపోవు ప్రమాదమున్నదని తలంచుచున్నారు.

ఈ మధ్యాహ్నమే, కమ్యూనిస్టు దళములు కొన్ని పెంగ్‌పూను ప్రవేశించుచున్నట్లు కూడ వార్తలు వచ్చుచున్నవి. ఒక చిన్న ప్రభుత్వ దళ మింకా చిక్కు పట్టణములో చిక్కుబడి యున్నట్లునూ ద్వాయ్ నదిపై నున్న కంతెన బద్దలు కొట్టివేయబడినట్లునూ తెలియుచున్నది. పెంగ్‌పూ ననుమీద 12 గంటలవరకూ యే ప్రాణియూ దాటగూడదని పెంగ్‌పై ప్రభుత్వము నేకొక ప్రకటన చేసియున్నది. దీనికి ఎట్టి కారణమూ తెలుపబడ లేదు.

"గత అవమానములన్ని యూతుడిచివేయుడు"

సేనలకు చాంగ్-కైషేక్ ఉద్బోధ

నాన్‌కింగ్, జనవరి 16: సదర్న్ యాంగ్ సేన సమాధిపద్ధ యేర్పాటు చేయబడిన వందనోత్సవ సందర్భమున జనరలిస్మో చాంగ్ కైషేక్ సైనికుల నుద్దేశించి "ఐక్యతతో ఒకే మనిషిగా లేచి గత అవమానములనన్నిటిని తుడిచివేయుడు. సదర్న్ యాంగ్ సేన సంకల్పించిన చైనా విప్లవమును పూర్తిచేయుడు. అప్పుడు మాత్రమే సదర్న్ యాంగ్ సేనకు కమ్యూనిస్టు అనుయాయులుగా మీరు తలంపగలరు అని హెచ్చరించిరి.

ఈ ప్రసంగమునకు 6 గం. అనంతరము వరకూ అధికార ప్రకటన వెలువడలేదు.

చాంగ్‌కు కాంటన్ నగరం స్వాగత మివ్వదు

కాంటన్, జనవరి 16: ఆర్థనిక చైనా నిర్మాత సదర్న్ యాంగ్ సేన కాలంలో విప్లవకేంద్రమై వెలసిన కాంటన్ నగరం, మార్షల్ చాంగ్ కైషేక్ నాన్కింగ్‌నుండి పారిపోయి వచ్చినట్లయితే అతనిని ఆహ్వానింపదని, అనుమతింపదని రాయిటర్ విలేఖరి తెలుపుచున్నాడు.

హ్వాంగ్‌పూ రాష్ట్రానికి కాంటన్ రాజధాని. చైనాలోకల్లా పెద్ద నౌకాశ్రయపట్టణం. మార్షల్ చాంగ్ కైషేక్ కాంటన్ ఎరుగును.

కాంగ్రెస్‌వాదుల నైతికవర్తన

రాష్ట్రపతి ఆదేశం

చెన్నపట్నం, జనవరి 17: జమ్మూలో కాంగ్రెస్ తీర్మానాన్ని పురస్కరించుకొని రాష్ట్రపతి డా॥ పట్టాభి గారు కాంగ్రెస్ శాసనసభా సభ్యులకు, కాంగ్రెస్ వాదులకు ఈక్రింది ఆదేశములను పంపిరి:

ఏ కాంగ్రెస్‌వాది, ముఖ్యంగా ఎన్నికసంస్థలలో సభ్యులుగావున్నవారు ఉద్యోగాలకు అభ్యర్థులను నిపార్సుచేయడంలోగాని, తరకుగాని,, తన మిత్రులకుగాని ఎస్టేటు, దిగుమతి పర్మిట్లను, సుకౌణాలకు లైసెన్సులను సంపాదించుటలోగాని ప్రయత్నము కల్గించుకొనరాదు.

విచారణలో వున్న సివిల్ క్రిమినల్ వ్యవహారాల్లో అధికారులవద్దకు, ముఖ్యంగా పోలీసు జుడీషియల్ ఉద్యోగులవద్దకు, వెళ్ళరాదు.

రాకపోకల సంఘాలు. వస్త్రపరిశ్రమల సంఘాలు మున్నగు సంఘములలో గల తమ సభ్యత్వాలను సభ్యులుతమకు లేక తమమిత్రులకులాభాలు, ప్రయోజనాలు సంపాదించుకొనడానికి దుర్వినియోగం చేయుచున్నట్లు కాంగ్రెస్ సంఘాలకు తెలియవచ్చింది. ఇలాంటివాటిని పూర్తిగామానుకోవాలి. లేకుంటే ఇట్టి దుర్వినియోగాన్ని ఆపడానికిఈ సంఘాల్లోఅసలుఉండరాదని కాంగ్రెస్ వారినాజ్ఞేంపవలసివస్తుంది

లంచగొండితనం, బ్లాక్ మార్కెట్ విషయంలో ఫిర్యాదులు సర్వత్రా కన్పిస్తున్నది. సాధ్యమైనచోటల్లా అపరాధులను పట్టివ్వడానికి కాంగ్రెస్ వాదులు సాయశక్తులా పనిచేయాలి. తమ ప్రవర్తన అశంకనీయంగా ఉంటేనే ఈ ప్రయత్నాలు ఫలించగలవు. సాధారణంగా ఈ రెండు దుర్నీతులను గురించి ఫిర్యాదు చేసినవారే ఆ అశలకు దాసులైపోవడం జరుగుతున్నది. ఇది తప్పని అందరికి తెలుసు. కాని ప్రతివాలూ అవసరానికి లోబడిపోతారు. నిష్కళంకమైన జీవితాన్ని గడపడానికి ఋజువర్తనులవలె మెలగడానికి యేయిళ్లతో కనిపెట్టుకుఉంటూ ఒకసారి చేసుకున్నామంచి నిర్ణయంనుండి దారితప్పడానికి అవకాశము లేకుండాచూసుకోవాలి.

కాంగ్రెస్ వాదులకు నిస్సందేహంగా మంత్రులపైనా అధికారులపైనా ప్రాపకం ఉంటుంది. ఆ ప్రాపకాన్ని స్వప్రయోజనానికి వినియోగించుకోవాలనే దురాశను అరికట్టడానికి సంఘటిత ప్రయత్నం అవసరం; మంత్రులు, వారి కార్యాలయంవారు తమ అధికారం పైజరుగు ఈ అతిక్రమణను అపుచేయుటకు ప్రయత్నిస్తూ సవ్యమైన నిజంధనల అతిక్రమణ జరిగినపుడు వారిని దండ్రిల్లి రాష్ట్ర కాంగ్రెస్ కార్యాధ్యక్షులకు తెలియచేయడంధ్యేయంచిది.

భిన్నదృక్పథములవారున్నను స్వాతంత్ర్యసమరము సాగించినరోజులలో కాంగ్రెస్ అతిసన్నిహితమైన, దృఢమైన సంస్థవలె వ్యవహరించుచూ వచ్చినది. స్వాతంత్ర్యసముపార్జనతో కాంగ్రెస్ వాదులలోనే కలతలు, పార్టీలు తలెత్తి, చిన్న, పెద్ద సమస్యలను తారతమ్యములేక పోటీవర్గములు మంత్రులను, ఉద్యోగులను దర్శించి వారికి చిరాకు కలిగించుట జరుగుచున్నది. ఇది మనకందరికి విదితముగ ఆశ్చర్యమును వినావము కలిగించినది. నీతికి మాటికి మంత్రులను, అధికారులను దర్శించి ఈ వర్గములు పరస్పర విదుద్ధమైన నిపార్సులు చేయసాగినవి. కాంగ్రెస్‌లో ఏర్పడిన చీలికలు ఇంతటితో ఆగక పరిపాలనా యంత్రమున, మంత్రివర్గమునకూడ ప్రతిబింబించుట సహజము.

వ్యాపారము చేయుటకు లైసెన్సుల కొరకు, సినిమా హాలు నిర్మించుటకు అనుమతిపత్రములకొరకు మంత్రులను, అధికారులను అర్థించుట జరుగుచున్నది. ఇట్టి కార్యక్రమమును కట్టిపెట్టుట ద్వారా కాంగ్రెసువారులు సంస్థ ఐక్యతకు, విశుద్ధతకు సోపానము చేసిన వారుకాగలరు.

మంత్రివర్గముల స్థాపనతో కాంగ్రెస్ సంస్థ జీవమత్యము

దాని సహజసామరస్యము చలించినవి. మంత్రివర్గములలో స్థానము లభ్యముకానివారు కాంగ్రెసు సంస్థలోనేవుంటూ ప్రతికూలవర్గములను ఏర్పరుచుట జరిగింది. శాసనసభ్యులు నిర్వాణాలోనే ఈవిషయము స్పష్టముగా కనబడుచున్నది.

ఈపరిస్థితులలో, అంతరంగిక కలతల ద్వారా కాంగ్రెసు సంస్థను దుర్బలపరుచుటకంటే, సమష్టిగా, సమైక్యముగా కృషిచేసి దానిని బలపరచవలసిన బాధ్యత కాంగ్రెస్‌వాదులందరిపైనా వున్నది. ఈ వర్గ విభజనలలో కుల మత విచక్షణకూడా అప్పుడప్పుడు కొంత భాగం వున్నట్లు కనబడుచున్నది. ఇట్టి విభజనలకు ఏ మాత్రము అవకాశము నివ్వక కాంగ్రెస్ సంస్థ ఆఖండత్వమును, శక్తి సామర్థ్యములను పునఃప్రతిష్ఠ చేయవలసిన సమయం యిది.

ఈ పనియంతా ఆత్మీయపూర్వకముగ జరుగవలసినది. వివిధవర్గముల విద్వేషమును రూపుమాపి సమష్టి కార్యక్రమ నిర్వహణకు మ

మాతృభాషలో జరుపని పరిపాలనప్రజాస్వామ్యము కాజాలదు

ఫార్కమిషన్ నివేదికపై చెన్నపురిసౌరులతీవ్రవిమర్శ

అంధ్రులు రాష్ట్రసాధనకు దీక్ష వహించవలెనని సాంబమూర్తి గారి సూచన

చెన్నపట్నం, జనవరి 17: మాతృభాషలో జరుపని పరిపాలన ఎన్నటికీ ప్రజాస్వామ్యం కాజాలదనీ, గాంధీజీ ఆదర్శములకు ఎల్లప్పుడూ విరోధులైన వారే భాషాప్రయుక్త రాష్ట్రవిభజన సూత్రమునీ నాడు విపర్యయించ యత్నించుచున్నారనీ, ప్రజాస్వామ్య సూత్రములకు ప్రతికూలులైనవారి ఒత్తిడివల్లనే ఫార్ కమిషన్ నివేదిక ఈరీతిగా వచ్చిననని శ్రీ బులుసు సాంబమూర్తిగారు నిన్న సాయంకాలం చెన్నపురి ఆంధ్రమహాసభలో జరిగిన సభలో విమర్శించి. ఫార్ కమిషన్ నివేదికను ఖండించుచూ, కాంగ్రెస్ అగ్రనాయకులు ముద్దురితో ఏర్పడిన కమిటీని ఆంధ్రరాష్ట్ర విభజనకు అంగీకరించవలెనని కోరుచూ, సభలో ఏకగ్రీవముగా ఒక తీర్మానము చేయబడినది. శ్రీయుతులు ప్రకాశం, కాళేశ్వరరావు మొదలగువారు సభలో పాల్గొనిరి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యన్. జి. రంగాగారు జనవరి 16-వ తేదీని ఆంధ్రరాష్ట్రానికోశల సభలు జరుపవలసినదని ఇచ్చిన ఆదేశానుసారం ఈ సభ జరుపుచున్నట్లు డా॥ కె. వి. స్వామిగారు సభారంభమున తెలిపిరి. సభకు శ్రీ సాంబమూర్తిగారు అధ్యక్షత వహించిరి.

తీర్మానమును ప్రతిపాదించుచూ శ్రీ నరసరాజుగారు, రాష్ట్ర స్వపరిపాలనను ఇచ్చు ప్రస్తుత రాజ్యాంగములో భాషాప్రయుక్త రాష్ట్రవిభజన సూత్రమును అంగీకరించకపోవుట, కాంగ్రెస్ ఆదర్శములను విపర్యయించుటేనని చెప్పిరి. కాశ్మీరు, హైదరాబాదు మొదలగు సమస్యలు అభ్యంతరకరములని చెప్పిన మీదట ఈ నాడు లేనంతటి ఇప్పుడైనా వేర్పాటులు చెప్పక కాంగ్రెసు అగ్రనాయకులు ఆంధ్రరాష్ట్రమునిచ్చుట వారి కర్తవ్యమని చెప్పిరి.

దైనందిన పరిపాలన దాదాపు స్తంభించిపోయినదని ఫార్ కమిషన్ నివేదికలోనే అంగీకరించబడిందనీ, ఆంధ్ర రాష్ట్రమును వెంటనే విభజించనిచో రాష్ట్రం అధోగతిపాలు కాగలదనీ లెఫ్టినెంటు కర్నల్ తాడేపల్లి శంకరశాస్త్రిగారు చెప్పిరి. చెన్నరాష్ట్ర రాజకీయాలను జాగ్రత్తగా పరిశీలించినచో, భాషారాష్ట్ర విభజన జాతీయైక్యతకు భంగం కలిగిస్తుందనీ, విభజన జరుగనిచో భంగముకలుగు అవకాశమున్నదనీ గ్రహించవచ్చునని వారు చెప్పిరి.

నేడు రాజ్యాంగ నిర్మాణమే కాక సర్వవ్యవహారములు కాంగ్రెస్ నాయకుల ఆధీనంలో లేకుండా డా॥ అంబేద్కర్ వంటి ఆంగ్ల సాంప్రదాయములో ఉన్నతి కొచ్చిన వ్యక్తుల ఆధీనంలో ఉన్నందువల్ల ఈనాడు గాంధీజీ ఆదర్శములు మన్నింపబడుటలేదని శ్రీ నేతి చలపతిగారు చెప్పిరి. గాంధీజీ బోధించిన అస్పృశ్యతా నివారణకు, గ్రామ్యస్వరాజ్య మునకు స్వస్తి చెప్పుచున్న వారే ఈనాడు భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సూత్రమునకు విరోధులైనారు. కాంగ్రెసు తిరిగి గాంధీజీ ఆదర్శములను పాటించి, అభివృద్ధి నిరోధకులైన నాయకులను పదవీ భ్రష్టులను చేసినగాని మనదేశమునకు అధోగతి నుంచి రక్షణ లేదని శ్రీ చలపతిగారు చెప్పిరి.

స్వాతంత్ర్య సమరంలో నాయకుల అండదండ నమ్మి ప్రాణాలిచ్చినందుకు సిద్ధపడిన ఆంధ్ర ప్రజానీకం ఇప్పుడు స్వరాష్ట్ర సౌఖ్యాన్ని తిరిగి ఆంధ్ర నాయకుల నుండి కోరుచుండినదనీ, ఆంధ్ర నాయకులు ఇప్పుడు ఇచ్చుగుగట్టి కార్యరంగంలోకి దిగవలసిన సమయం వచ్చిందనీ శ్రీ యు. నరసింహారావుగారు చెప్పిరి.

ప్రత్యేక రాష్ట్ర స్థాపన కవశ్యమైన వైజ్ఞానిక సౌకర్యం, ఆర్థిక స్వయం సంపూర్ణత, భవిష్యదభివృద్ధికి అవకాశములు, సర్వజనామోదము అను 4 మార్గములు ఆంధ్రరాష్ట్ర విషయములో తృప్తికరముగా నున్నప్పుడు కూడా ఇప్పుడు రాష్ట్రమివ్వకుండ చెప్పుట స్వవచనవిరుద్ధమని శ్రీ రామచంద్రుని నంకటప్పగారు చెప్పిరి. విద్యాబోధన, పరిపాలన స్వభాషలో జరుపనిచో ఏరాష్ట్రం వృద్ధిచెందజాలదనిరి.

శ్రీ ప్రకాశంగారు

శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు, తమవియయమై తామింతవరకే మీ ప్రకటనచేయలేదనీ, ఇప్పుడుకూడా నా మేమీ చెప్పుటకు ఇష్టములేదనీ, ముద్దురు కాంగ్రెసు నాయకుల కమిటీ (పట్టాభి, నెహ్రూ, పటేల్ గార్లు) నిన్న యామేరో తెలిసినరకము తామెట్టి అభిప్రాయమును ప్రకటించ జాలమనీ చెప్పిరి. పట్టాభి, నెహ్రూ, పటేల్ గార్లు తమకు విశ్వాసపాత్రులైన వారైనందువల్ల ఇప్పుడు విమర్శించుట తమకు భాగ్యం కాదనిరి. ఒక వేళ వారు విరుద్ధముగా నిర్ణయించినచో ప్రజలేతగు చర్య తీసుకొనవలరు. నాయకులు ప్రజల ఆభిప్రాయానుసారం వర్తించుకోవలసినవారు. పై వారి నిర్ణయం తెలిసినరకూ ప్రజలుకూడా ఓపికపట్టాలని చెప్పిరి.

ఫార్ కమిషన్ రాష్ట్రాల పునర్విభజనకు విరుద్ధంగా నిర్ణయమివ్వనున్నదని రేమకుమారుడే తెలియనునియూ, అయితే భాషాప్రయుక్త రాష్ట్రవిభజన సూత్రమునకు కాంగ్రెస్ నాయకులు, ముఖ్యంగా సంకిట్ నెహ్రూచేసిన ప్రకటనలు ఆంధ్ర రాష్ట్రమునకు మాత్రం వర్తించవనీ, అది ఆనాయకుల ఉద్దేశ్యమైనట్లు తమకు తెలియుననీ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు చెప్పిరి.

రాయలసీమ ప్రతికూలత అనేది పట్టి బూటకమేనని, ప్రజలందరూ ఆంధ్ర రాష్ట్ర నిర్మాణమును వాంఛించుచున్నారనీ, మంత్రివర్గ రాజకీయాలలో కుతంత్రములు, పన్నుచున్నవారే పై పై ఆడంబరాలకు, విరుద్ధభావప్రకటనకూ కారకులనీ చెప్పిరి. నిజాం సంస్థానములోని తెలంగాణా జిల్లాల ప్రజలందరూ ఏకముఖముగా విశాలాంధ్రరాష్ట్రములో చేరుటకు ఉత్సాహితులై యున్నట్లు ఇటీవల తాము పర్యటనచేసినప్పుడు తెలిసినదని శ్రీ కాళేశ్వరరావుగారు చెప్పిరి. సంస్థానకాంగ్రెసులోని ఉభయపక్షముల నాయకులందరూ కూడా ఆంధ్రరాష్ట్రములో తెలంగాణా చేరవలెనని వాంఛించుచున్నట్లు తమకు బహిరంగముగా చెప్పినారని తెలిపిరి. శ్రీ రాజభూషణరావుగారు ఇది అంతే సులువుగా పరిష్కరించబడే సమస్యగాదని చెప్పిరి.

శ్రీ బులుసు సాంబమూర్తిగారు స్వభాషలలో జరుపని పరిపాలన ప్రజాస్వామ్యం కాజాలదనిచెప్పిరి. గాంధీజీ ఆదర్శాలను నిత్యం ప్రతిఘటించిన నాయకులే కేంద్రమున అధికారముతో నున్నందున ఈ దుర్గతి సంభవించుచున్నదనిరి. చారిత్రకదృష్ట్యాగాని, మతదృష్ట్యాగాని ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఆంధ్రుల జన్మహక్కు. ఈ అధికారాన్ని నిరాకరించ యత్నించువారు ప్రజాస్వామ్యసూత్రములకు విరోధులు. కాని ప్రభుత్వం మనదైనందున ఆంధ్రులు సత్యాగ్రహం చేయరాదని సాంబమూర్తిగారు చెప్పిరి. ఆంధ్ర ప్రజానీకం అంతా రాష్ట్రసాధనకై దీక్ష వహించవలెననిరి. డా॥ స్వామిగారి అభినందనాలతో సభ ముగిసినది.

రాష్ట్రపతి పట్టాభి

సేలం పురపాలకసంఘ సన్మానం

సేలం, జనవరి 16: త్రిపురనేని రామస్వామి ఇంటివారు పరలోకులయినా, మనలో కొందరి కంటా ఇంగ్లీషువారి మనుగడ కలదు లేదని, ముఖ్యంగా దక్షిణ భారతప్రజలు తమ మాతృభాషలలో గాని హిందుస్థానీలో గాని మాట్లాడుటకు లేదని కాంగ్రెస్ అధ్యక్షులు డా॥ పట్టాభి సీతారామయ్యగారు సేలం మునిసిపల్ కౌన్సిలువారు సమర్పించిన సన్మానమునకు సమాధానంగా అన్నారు.

సేలం కౌన్సిలువారు తనకు ఇంగ్లీషులో స్వాగతమిచ్చినందుకు విమర్శించుచు డాక్టరుగారు మనం హిందుస్థానీలోనూ తరువాత తెలుగులోనూ మాట్లాడారు. అరవంలో కొద్దిముక్కలు చెప్పిరి.

పురపాలక సంఘముల పరిపాలన గూర్చి మాన్పుటించుచు, "కౌన్సిలర్లు నిష్పక్షపాతబుద్ధితో వ్యవహరించుచు వారికి గల యాదృచ్ఛికులనూ పట్టణ అభివృద్ధి, ప్రజాక్షేమమునకూ వినియోగించుచు ప్రవర్తింపవలెనని రాష్ట్రపతి సలహా నిచ్చెను.

"మీరు విశాల దృక్పథం అలవరచుకోవలసియున్నది. రాజకీయాధికుల నుండి పైకి లేవవలసి యున్నది. చరఖాలను సాధనాలలో ప్రవేశపెట్టించి నూలు వడకుటను ప్రోత్సహించవలెను." అని కూడా అన్నారు.

తదుపరి చేతివృత్తులు వ్యాపారస్థుల సంఘంవారిచే ఒసంగబడిన మహాత్మా గాంధీ చిత్రపటము నావిష్కరించుచు రాష్ట్రపతి "ప్రజలెల్లరు గాంధీ మహాత్ముని మార్గము ననుసరించవలెను. సత్యం, అహింస, ప్రేమలను ఆయుధములుగా గొని మహాత్ముడు భారతి స్వాతంత్ర్యమును సాధించి యున్నాడు. నిరాడంబరజీవియై మెలగి యున్నాడు. రాష్ట్రమంతటా మద్యపాన నిషేధమును నెలకొల్పినందుకు, అస్పృశ్యతను రూపుమాపినందుకు మద్రాసు ప్రభుత్వమును అభినందించుచున్నాను." అని రాష్ట్రపతి తమ సమాధానమును ముగించిరి.

ఖాదీప్రదర్శన సందర్శనం

కాంగ్రెసు అధ్యక్షులు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు శుక్రవారం రాత్రి అఖిలభారతఖాదీ ప్రదర్శనమును సందర్శించారు. తమిళ కాంగ్రెసు అధ్యక్షులు కామరాజనాడారుగారు డాక్టరుగార్కి స్వాగతమిచ్చి తోడ్కొనిపోయిరి. చాలా అంగళ్లవద్ద కాంగ్రెసు అధ్యక్షునికి పుష్పహారములు వేసిరి. కొన్ని బహుమతులు కొందరు ఇవ్వబోగా "ఈ చిన్న బహుమతులు పుచ్చుకుంటే, పెద్దవి ఇవ్వలేజేమని కాంక్షకు కారణమౌతుంది ఉంచండి" అని సవ్యాదగా వాళ్లకు బదులు చెబుతూ వచ్చారు. చిత్రకళా ప్రదర్శనచూసి మెచ్చుకున్నారు. వ్యవసాయ ప్రదర్శనంలో మంచిమూరలు ఉంటటంచూసి అడ్డగా "అధికంగా మూరలు పెంచే ప్రదర్శనమని" ఉద్యోగి చెప్పాడు. "అధికత మాట చేవు ఔరును. అది చివరకుగాని తెలియదు. మంచి మూరలప్రదర్శనం" అనండి అన్నారు. "మంచిబలమైన విత్తనంవేస్తే భూమి త్వరగా నిస్సారమౌతుంది. అందువలన విత్తనానికి మంచి ఎరువు ఉంటేగాని మంచి విత్తనం" వెయ్యరాదు అన్నారు.

బినోదప్రదర్శన వేదికదగ్గరకు రావాలని కోరగా "నన్ను వేదం వెయ్యమనకుండాఉంటే వస్తాను" అన్నారు. అక్కడ పాట జరుగుతూంటే "జావళీ పాడమంటారా" అని ఒకరడిగారు. "జావళులబిసే రోజులు వెళ్లిపోయినయి" అని అందరు నవ్వుచుండగా చెప్పారు. 'తెలుగు కీర్తన పాడమంటారా' అనగా "సంగీతానికి తెలుగేమిటి తమిళమేమిటి" అన్నారు.

'నీగొంతుక నువ్వు విను' అనేచోట డాక్టరుగారు మాట్లాడుతూ "ఆ మధ్యన మాకోడళ్లిద్దరూ ఆలిండియా రేడియోకి వెళ్లారు. వాళ్లు రికార్డు యిచ్చామన్నారు. మీమాటలు మీరు వినగలిగితే అనగా అవలు అగొంతుకలు పోలికే లేవన్నారు. అదేవిధంగా ఎవరిముఖంసాగను వాళ్లకు తెలియదు. కొన్నేళ్లు వాళ్లు అద్దంవద్దనే నిద్దుకొనేవాళ్ళయితేనేప్ప. ఎవడి గొంతుక వాడువినడం విచిత్రమే" అన్నారు.

ఆరోగ్యశాఖ ప్రదర్శనంలోకి వెళ్ళగా అక్కడివాళ్లు మలేరియా దోమలను చంపే ఒక మొక్కను నాట్లు నెలలక్రితమే నాటినామని చెప్పగా ఇంకా మీరు కనుక్కోవలసిన మెక్కలు చాలా ఉన్నాయన్నారు.

ఆంధ్ర మహిళా సభ పరిశ్రమలను, ఆంధ్ర పేపర్ మిల్సు వస్తువులను డాక్టరుగారు పరిశీలించారు. పేపరు మిల్సు యోగక్షేమాన్ని కనుక్కున్నారు.

'టూత్ బ్రష్ కొట్లోకి వెళ్ళగా మనకు బ్రష్‌లు ఎందుకు? ఇవైతే కొన్నాళ్లయ్యాక అవతల పారెయ్యాలి. పేపర్లు అయితే రోజూ పారవేసినా ఖర్చులేని భేరం' అన్నారు. మైసూరు గృహపరిశ్రమలను, మంగళసూచీని మెచ్చుకున్నారు.

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజివారి ప్రదర్శనాన్ని, విద్యుత్‌శాఖవారి ప్రదర్శనాన్ని చూశారు. జనము కాంగ్రెసు అధ్యక్షుడు ఆడుగో, ఇడుగో అని వెంటబడ్డారు. కొందరు పిల్లవాళ్లు సంతకాలు అడిగారు. ఒక కుటుంబవాడు "డాక్టరు పట్టాభి చరిత్ర" అనే పుస్తకంపై సంతకం పెట్టమని అడిగాడు. ఏ భాషలో పెట్టమన్నావు అన్నారు. 'ఇంగ్లీషులో' అన్నాడు. 'ఇంగ్లీషువాళ్లు వెళ్లిపోయారు. ఇక మనం నేర్చుకోవలసింది హిందూస్థానీ. అందులో పెడుతున్నాను అన్నారు. మరొకచోట ఒక చిత్రకారుడు డాక్టరుగారి బొమ్మగీసి సంతకం పెట్టమని అడిగాడు. 'ఆ బొమ్మ నాదిగారు. నా బొమ్మగీసి ఇంటికి తీసుకురా' సంతకం పెడతానన్నారు. ఒకచో పెద్దపెట్టు చూసి "నాదారూగారూ ఇదీ ప్రదర్శన వస్తువేనా" అన్నారు. కంచు అద్దం ఒకటిచూసి అది తిరుచూరూరులో లేయాగైందని తెలుసుకొని ముచ్చట పడ్డారు. 6 గంటలనుంచి 8 గంటల దాకా ప్రదర్శనం చూశాక "ఇంకా నేను అలసిపోలేదు. మీరు అలసిపోయారు." అని ఛలోక్తి అన్నారు. ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ చూశాక తమిళులు ప్రదర్శనం పెట్టి క్రిందటేడు 60 వేలు లాభం గడించారు. ఈ యేడాది మరో 60 లక్షలుసంపాయిస్తారు. నువ్వాళ్లు ప్రదర్శనం పెట్టి అప్పులపాలయ్యారు. తమిళులు ఎంత బాగా చేశారో చూడు. ఇల్లాంటివన్నీ వాళ్ళదగ్గర మన మెన్నో నేర్చుకోవలసినవి ఉన్నా"యన్నారు.

కాంగ్రెసు ప్రదర్శనంలో రాష్ట్రపతిచే మహాత్ముని చిత్రపటావిష్కరణ

జనవరి 18 వ తేదీ మంగళవారం ఉదయం 9-45 గంటలకు కాంగ్రెసు ప్రదర్శనం (తేనాంపేట) వాణ్ణాచిత్రి ప్రదర్శన మందిరంలో రాష్ట్రపతి డా॥ పట్టాభి గారు గాంధిమహాత్ముని చిత్రపటము నావిష్కరించనున్నారు. రమణీయము కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజనాడార్ గారు అధ్యక్షత వహించెదరు.

హిందూ దేవాలయాలపై ప్రభుత్వ అధికారం

ప్రతిపాదించనున్న శాసనం

చెన్నపట్నం, జనవరి 11: హిందూ దేవాలయాలు, ధర్మదాయ సంస్థల నిర్వహణపై అజమాయిషీ, అధికారము ప్రభుత్వమువి కిచ్చి, హిందూ దేవాలయ ధర్మాదాయ శాసనమును సవరించు ఒక శాసనమును మద్రాసు ప్రభుత్వం 14 వ తేదీ హోల్డ్ సెంటోజాట్ గెజెట్‌లో ప్రకటించింది. ఈ శాసనము వచ్చే శాసనసభ సమావేశములో ప్రతిపాదింపబడవచ్చును. శాసనాంతము ఎత్తివేతు, లక్ష్య వివరణలూ ఈ క్రింది విషయములు చెప్పబడినవి.

హిందూ మతధర్మాదాయ సంస్థలను, దేవాలయములను కూడా ప్రభుత్వం స్వాధీనపరుచుకొనవలెననీ, వాని నిర్వహణ ప్రభుత్వ అజమాయిషీలోనే జరుగవలెనని 1929 లోనే ప్రభుత్వానికి నివేదించబడినదికాని ఏదో ఒక కారణంవల్ల ఇంతవరకూ అట్టి యత్నం జరుగలేదు. ఇప్పుడు వాని నిర్వహణను ప్రభుత్వం స్వాధీనపరుచుకొనదలచింది. మిగతావానితోపాటు తిరుపతి తిరుమల దేవస్థానంకూడా ప్రభుత్వ నిర్వహణలోనికి తెచ్చుటకు ఈ కొత్త శాసనంలో ఏర్పాటు గావించబడినది. ఇదే రీతిగా ఇతర ధర్మసంస్థలను కూడా అవసరమైనప్పుడు స్వాధీనము చేసుకొనుటకు వీలుగా ఒక ఏర్పాటు శాసనములో చేయబడింది.

డర్బాన్ హత్యలకు కారణాలు

(1 వ పేజీ తరువాయి)

"ఆఫ్రికన్లు భారతీయులని తేడా చేయడం అన్న మాటలు కలహాలు ఎందుకు జరిగినదో తెలియజేస్తున్నవి. 'గ్రాండ్ మార్కెట్' వ్యాపార సామ్రాజ్యము సంజుమంటే ఉప్పు ముళ్లీలేదు. దానిని బాయ్కాట్ చేస్తున్నాము' అని ఆఫ్రికన్లు భారతీయులను తేడా చేసినది. అని ఆ పత్రిక వ్రాసినది. 'కేప్‌టౌన్ స్టార్' పత్రిక కూడా ఇదే విధంగా 'భారతీయులు ఆఫ్రికన్ల పట్ల ప్రదర్శించే నైఖరి, భారతీయ వర్తకులు, ధూర్తస్వాములు ఆఫ్రికన్లను పెట్టే బాధలు కలహాలను పురికొల్పినది.'' అని వ్రాసినది.

ఈ ఆరోపణలకు సమాధాన మిస్తూ దక్షిణాఫ్రికా భారతీయ సంఘనాయకుడు పి. ఆర్. పాత్రర్ ఈ కింది ప్రకటన చేసెను, "భారతీయులు: మార్కెట్ వ్యాపారము కలహాలను పురికొల్పినట్లు చేయబడిన ఆరోపణలు నిరాధారమైనవి. బ్లాక్ మార్కెట్ వ్యాపారం కలహాలను పురికొల్పలేదు. ఈ కల్లోలాలను ప్రస్తుతం ప్రచ్ఛన్నంగా ఉన్న రాజకీయ వర్గమేదో పురికొల్పినదిపనది. ఎంతో కాలంనుంచీ సఖ్యతగా ఉన్న ఆఫ్రికన్లకూ భారతీయులకూ శత్రుత్వం కలగజేయుటకై ఆ అజ్ఞాతవర్గాలు ప్రయత్నిస్తున్నవి. కల్లోలాలు నెటాల్, ట్రాన్స్‌వాల్, రాష్ట్రాలలో వ్యాపించే ప్రమాదం కనిపిస్తున్నది."

దక్షిణాఫ్రికా భారతీయ సంఘము, నెటాల్ భారతీయ కాంగ్రెసు కలిసి కల్లోలాలు మళ్ళీ విజృంభించకుండా రేగిన బంధోబస్తు చేయవలసిన దని ప్రభుత్వమునకు సంయుక్త విజ్ఞాపనను చేసినవి. నగరంలో ఉన్న పోలీసు దళం దోపిడీదారులను ఆపుటకు చాలదనీ, భద్రతకొరకై, స్కూల్ భవనములు, పోలీస్ స్టేషన్‌లు మొదలైన 49 చోట్ల స్థలాలచూచు కున్న భారతీయులు, ఆఫ్రికన్లు తమ ఆస్తిపాస్తులను తగలపెట్టి వేస్తుంటే చూస్తూ ఊరుకోవలసి వస్తున్నదనీ వారు తెలియజేసిరి. ఆఫ్రికన్ల, భారతీయులలోకల్లోలం బాధితులకుసహాయనిధిని ప్రారంభించవలెనని డర్బాన్‌లోని అనేక సంస్థలు మేయరుకు విజ్ఞప్తి చేసినవి. ప్రస్తుతం డర్బాన్ పరిసరాలలో 30 వేలమంది భారతీయ కాందిశీకులను డర్బాన్ మునిసిపాలిటీ పోషిస్తున్నది. వీరికి తక్షణ ప్రభుత్వ సహాయం జరుగుననిహామీ ఇవ్వబడెను.

ఇతర కారణాలు

కల్లోలాలకు గల కారణాలను అనేకంగా వర్ణిస్తూ దక్షిణాఫ్రికా పత్రికలు భిన్నవిధాలుగా వ్రాసినవి. డర్బాన్ పత్రిక 'సండే ట్రిబ్యూన్' 'కల్లోలాలకు ముఖ్య కారణం ఆఫ్రికన్ల దారిద్ర్యమే కాని భారతీయులపట్ల గల విద్వేషం కాదు. భారతీయులపట్ల ఆఫ్రికనులకు అయిష్టత ఉండవచ్చును, కాని ద్వేషం లేదు. ఎంతో కాలం నుంచీ అన్నివిధాలా అణగదొక్కబడిన ఆఫ్రికన్‌లు తెగబడి విజృంభించటమే కల్లోలాలకు ముఖ్య కారణం" అని వ్రాసినది. 'డెయిలీ న్యూస్' (డర్బాన్) ఈ అంశముతో ఏకీభవించి, 'భారతీయుల పట్ల ద్వేషాన్ని ప్రదర్శిస్తే యూరపియనుల పానుభూతిని పొందవచ్చునని నమ్మే ఆఫ్రికన్లు అనేకమంది ఉన్నారు' అని కూడా వ్రాసినది. ఈ పత్రికలు సకాలంలో తగిన చర్య తీసుకొని కలహాలు రాకుండా చేయనందుకు దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించినవి. 'లక్షమంది ఆఫ్రికన్లు కొద్దిమంది యూరపియన్‌ల కొరకు పనిపాటలు చేస్తున్న డర్బాన్‌లో ఎటువంటిదైనా జరుగుతుందన్న భయం కల్గుతున్నది. అని సండే ట్రిబ్యూన్ వ్రాసినది.

'సండే ఎక్స్‌ప్రెస్' (జోహాన్స్‌బర్గు) 'ఛాందసత్వం' అని వ్రాస్తూ ఆఫ్రికనుల ఆటవికతత్వం విజృంభించటం తప్ప ఇందులో వేరే సమస్యలు, కారణాలు లేవు' అని తేల్చివేసింది! (దక్షిణాఫ్రికా యూనియన్ ఏర్పడకముందు జాకా అనే వ్యక్తి జులూజాతులకు నాయకుడై గొప్ప వీరుడుగా పేరు పొందెను.)

స్వార్ట్‌జ్ కనిపెట్టిన 'గొప్ప విషయం'

కల్లోలప్రాంతాలను పర్యటించివచ్చిన దక్షిణాఫ్రికా న్యాయమంత్రి స్వార్ట్‌జ్ నిన్నరాత్రి ఒక ప్రకటనచేస్తూ, "ఈ కల్లోలాలు ముందు పథకంవేసుకుని వచ్చినవికావు. ఈ సందర్భంలో ముఖ్యంగా గమనించవలసిన అంశం ఒకటి ఉన్నది. యూరపియన్లకు ఈ కలహాలతో ఎంతమాత్రమూ శోకం లేకపోవటం, పక్కన ఉన్న భారతీయ దుకాణాలు తగలపెట్టబడినవేకాని యూరపియన్ దుకాణాలు కొక్కు కొదరక పోవటం గమనించవలసిన అంశాలు" అని హెచ్చరించెను.

అమెరికాపత్రిక సమర్థింపు

న్యూయార్క్ పత్రిక హెరాల్డ్ విలేఖరి కలహాలవిషయమై మనఖండంగా వ్రాసెను: "కలహాలలో ముఖ్యంగా గమనించవలసినది అంశంలో యూరపియన్లకు ఎంతమాత్రమూ శోకం లేదన్న సంగతి. జాబూలకు భారతీయులపై ఇష్టంలేదు. వీరిని మాత్రమే అంతే. భారతీయ వర్తకులు, ప్రజలు వారిచ్చిన పనిచేసే, వ్యాపారంచేసే ఆఫ్రికన్‌లను నాలా కష్టపెట్టుటం, దోపిడీ చేస్తారని అందరికీ తెలిసిన విషయమే. అందువలన వారు భారతీయులను ద్వేషిస్తున్నారు. ఈ కల్లోలాలు సమష్టిగానే వచ్చినవనో, తేలకుండా విభిన్నంగా వచ్చినవనో దక్షిణాఫ్రికా ప్రభుత్వం విచారించవలసి ఉన్నది. ఏమైనప్పటికీ, భారతీయులకు తగినరక్షణ ఇవ్వలేదని ఇండియా ఐక్యరాజ్యసమితిలో చేసే ఆరోపణకు దక్షిణాఫ్రికా ప్రభుత్వం సిద్ధపడవలెను."

"హోట్సు పత్రికల 'గొబుసు'కు చెందిన 'జర్నల్ అమెరికన్', 'డెయిలీ మిర్రర్' మొదలైన పత్రికలు 500 మంది మరణించినట్లుగా ప్రకటించినవి. అనేక ఇతర పత్రికలు కూడా ప్రముఖంగా ప్రకటించినవి.

అశోక మహత్తా ఉపన్యాసం

(1-వ పేజీ తరువాయి)

కొనుగలు సన్నట్లు చేయవలెను. మిగతా భారతదేశమునకూడ ప్రజాసామాన్య పుఆర్థికస్థితిగతులు మారలేదు. నాయకులు 'ఓర్పు' 'ఓర్పు' అంటున్నారు. ఓర్పుకు కూడా హద్దున్నది. దేశము అంతరంగిక ప్రమాదములను బాహ్యసమస్యలను నెదుర్కొనవలసి వచ్చినప్పుడు ప్రజలు ఓర్పు వహించే వున్నారు. ఇప్పుడు ఆ చిక్కులన్నీ తీరిపోయినవి. నాయకులు ఆర్థిక పునరుద్ధరణకు పూనుకొనుట అత్యవసరము. ప్రజలకు నాయకులలో విశ్వాసమున్నదికాని నాయకులకు ప్రజలలో, నైతు, కార్మికులలో విశ్వాసమున్నట్లు లేదు. నాయకులు తమ ధోరణి మార్చుకోకపోతే ప్రజలు నాయకత్వమును మార్చుకోవలసివచ్చును. ప్రజలు చాల క్లిష్టస్థితి నెదుర్కొనుచున్నారు. ఇట్టిస్థితిలో మన జాతిపిలే మన మధ్య లేకుండుట దురదృష్టం. స్వాతంత్ర్య సంపాదనకు నాయకత్వము వహించినవెద్దలు ఇప్పుడు శక్తిహీనులయినట్లు కనపడుచున్నది. వారు ఆయా సమస్యలను సకాలములో పరిష్కరించకపోయినచో భారతదేశము చాల క్లిష్టస్థితి నెదుర్కొనవలసివచ్చునని నా భయము అని మెహతా ఉపన్యసించెను.

పిమ్మట ఎన్. ఎం. జోషీ ఉపన్యసించుచు, ప్రస్తుత పెట్టుబడిదారీవ్యవస్థ నిర్మూలనము కావలెనని, కార్మికులకు అన్నివిధముల ఇతిరులతో సమమను పాకుట్లుగల వ్యవస్థ ఏర్పడవలెనని చెప్పిరి.

వేరుసెనగ పిట్టుపై కంట్రోల్ తప్పు

ఆరుమాసాల తరువాత పునః పరిశీలనకు ఏర్పాటు

చెన్నపట్నం, జనవరి 14: వేరుసెనగ పిట్టు ఉత్పత్తి, అమ్మకం, ధరలపై కంట్రోలును జనవరి 15 వ తేదీనుంచి రద్దుపరుచుటకు నిశ్చయించినట్లు మద్రాసు ప్రభుత్వం నేడు ప్రకటించినది. ఆరుమాసాల అనంతరం పరిస్థితిఎట్లున్నదో పునః పరిశీలించి, ధరటన్నుకు రు 200 కు మించి పెరిగినగాని, దుర్లభమైనగాని తిరిగి కంట్రోల్ ప్రవేశపెట్టగలదని ప్రభుత్వం నేటి ప్రకటనలో హెచ్చరించుచున్నది.

1948 జనవరికిముందు వేరుసెనగ పిట్టు అమ్మకంధరలపై పూర్తికంట్రోల్ అమలులో ఉండేది. కాని మిల్లర్లకోరికపై కంట్రోల్ సవరించబడినది.

గుంటూరి నరసింహారావుగారి విందు

మద్రాసు, జనవరి 17: నేడుదయం శ్రీ గుంటూరి నరసింహారావుగారు కాంగ్రెసు అధ్యక్షులు డా॥ పట్టాభి సీతారామయ్యగారికి తమఇంట విందు చేసిరి.

ప్రకటన

విశాఖపట్నం ఆంధ్రోదయ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, విజయవాడ.

ఈ బ్యాంకు మూడు పుటలలో కాకినాడ. ఈ బ్యాంకు స్థాపించి ఎనాయను మాసక సభ్యులు గాను గుణాలు 21 సంవత్సరములు. యీ బ్యాంకు అధ్యక్షులుగాను, యీ బ్యాంకుకు అధ్యక్షులుగా శ్రీనూకా కాంతి రాజగోపాలాచార్యులు గారు 6-1-1949-వ తేదీన స్వర్గస్థులయినందున వారి మరణమునకు సానుభూతి ప్రకటనముగా 18-1-49- తేదీ మంగళవారముతో బ్యాంకు మూసివేయుటకు ఈ బ్యాంకు కార్యనిర్వాహక వర్గమువారు తీర్మానించినారు గాన 18-1-49-వ తేదీన యీ బ్యాంకు మూసివేయబడునని యీ ప్రకటన ప్రాధాన్యముగా అందరికి తెలియపరచడమయినది.

విశ్వనాథ రామస్వామి శాస్త్రి,
18-1-49. కార్యదర్శి.

అమ్మకము

బ్రాడ్ ఫర్డ్ 3 1/4 H. P. మోటారు ఇంటలో హార్స్ కుల్లు 600 r p.m. ఇంజిన్లు 2 1/2" పంపులపు V బెల్టులతో కప్పుల్ చేసి, ఫాబ్రికేటెడ్ బిరక్ బేస్ ఫ్రేములపై అమర్చినవి స్టాకులనుండి దొరకును. మొత్తం 50 అడుగుల ఎత్తుకు గంటకు 6000 గాలనుల కెపాసిటిగలది. పరు/ఫారఫిట్ పైనవచును. ఆఫీసు ఉన్న రోజులలో, ఆఫీసు సమయములో పరిశీలించి చూచుకొనవచ్చును. మిగతా వివరములకు వ్రాయుడు.

THE BRITISH & EASTERN ENGINEERING Co.,
Khaleeli Mansion, Mount Road,
MADRAS.
టెలిగ్రామ్: "BRITEAST" టెలిఫోను: 84222



కాలమునకు విలకడలేదు! ఎంత విలువైనదో అంత త్వరితముగా గడవిపోతుంది చేతిమీద ఒక ఆకర్షివ్ గడియారం ఉంటే కాలాన్ని మీరునతీగా గుర్తిస్తుగదుగుతారు

ప్రతిపోటలభించును.

గ్యారంటి! రథసప్తమికి ప్రత్యేక కానుకలు! గ్యారంటి!

రూ. 26,000 గెలవండి!

గవర్నమెంటు రిజిస్టర్డు నెం. 642. పోటీ నెం. 21.

దీనియొక్క సీలు ఆన్సరు మద్రాసు ప్రిమియరు బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారివద్ద సీలు చేసి వుంచడమైనది. సీలు ఆన్సరుతో అంతా రైటుగా పంపినవారికి రు. 16,000 లు మొదటి బహుమతి. మొదటి రెండు వరుసలు రైటుగా పంపినవారికి రు. 6,000 లు రెండవ బహుమతి. మ

'వీధికి గాంధీజీ పేరు పెట్టుటపై పేచీ'

ఒంగోలు మునిసిపల్ కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి ప్రకటన

ఒంగోలు: పట్టణ మునిసిపల్ కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి శ్రీ ఎన్. జనార్దనరావుగారి పిల్లు వ్రాసిన.

ఒంగోలు పట్టణ కాంగ్రెసుపార్టీవారి, 'హర్డింజిక్లోయిని పిలువబడు బజారును 'గాంధీ బజారు గా' మార్చవలయునను తీర్మానమును పురపాలక సంఘ సమావేశములో కాంగ్రెస సభ్యులచే ప్రకటింపబడిన సందర్భములో అధ్యక్షుని పట్టణారిచే పై తీర్మానమునకు సవరణ అని ఈ క్రింది విధి చెప్పబడెను.

"ఒంగోలు పట్టణములోని వీధుల, రోడ్లపేర్లను మార్చుటకు ఒక ఉపసంఘమును ఏర్పాటుచేసి, ఆ సంఘము పేర్లను మార్చు విషయముల చర్చించునప్పుడు, గాంధిబజారు తీర్మానమునుకూడా చర్చింపవచ్చును." అంటుపై కాంగ్రెసుపార్టీవారు అసలు తీర్మానమునకు ఇది సవరణకాదని చెప్పగా అధ్యక్షులు, ఇది అసలు తీర్మానమునకు పరిధిలోని సవరణయేయని నిర్ణయం యిచ్చుచు ఈ సవరణను ఆమోదింపవలసినదిగా సభ్యులందరికి విజ్ఞప్తి చేసి యున్నారు. అందుమీదట సవరణకు అనుకూలముగా 9 మంది, ప్రతికూలముగా మంది ఓటు చేసినారు. అసలు తీర్మానముకూడా ఇదేవిధముగా ఓటు చేయబడినది. ఈ తీర్మానము ఓడుటకు తగిన కారణములు అధ్యక్షులవారికే ఎఱుక. అధ్యక్షులవారు కాంగ్రెసుపార్టీకి చెందినట్లు చెప్పబడు కొందరు సభ్యులు అని చెప్పుటలో వారి మనస్సులోని, ఎదురు పార్టీమీద్ద అక్కసు వెలిబుచ్చుటకుగా కాన్పించుచున్నది. గాంధి నగరముగా పట్టణములో కొంతభాగము చేర్చబడుట చేత హర్డింజి వీధిని గాంధిబజారుగా మార్చిన సామాన్య ప్రజలకు..... జాతీయనాయకుల గౌరవ ప్రతిష్ఠల చెడగొట్టుటయే జరుగుననియు చెప్పినది అధ్యక్షులవారుమాత్రమే. అధిక సంఖ్యాకులుఅయిన సభ్యులు వెలిబుచ్చినట్లు చెప్పుట యథార్థముకాదు. ఇక నాయకుల గౌరవప్రతిష్ఠల దీనిగొట్టుట యెట్లో అధ్యక్షులకే అవగతమైన విషయము.

కాంగ్రెసుపార్టీసభ్యులు ఒక వీధికి ఆంధ్రకేసరి వీధియని పేరుపెట్టుటకు సమావేశము ఏర్పాటుచేయగా, వ్యతిరేకపార్టీవారు అనగా చేర్మేనుపార్టీవారు ఒకరు కూడా సభనలంకరించకపోవుట యథార్థము. కాంగ్రెసుపార్టీవారికంటె వేయి రెట్లు నాయకులందు భక్తి గౌరవములు మాకున్నవి అని చెప్పుకునే శాస్త్రిగారు రిక్నేహకులు ఇట్టి సమావేశమునకు కుంటుట ఎంతో శోచనీయం. కాంగ్రెసుపార్టీవారు వీధులకుగాంధీమహాత్ముని పేరు, ఆంధ్రకేసరి పెరు పెట్టుమనుట పట్టణక్షేమమునకు, చేర్మేనపార్టీవారు వ్యతిరేకులని, దేశద్రోహులని ప్రచారము చేయుటకు పన్నిన ఎత్తులని చెప్పుకొనుగారు చెప్పుట శ్రీ శాస్త్రిగారి యభిప్రాయముగా కనిపిస్తూ ఉన్నదేకాని, కాంగ్రెసు సభ్యుల యభిప్రాయము ఎంతమాత్రము కాదేరు. ఆర్థిక పరిస్థితులు విచారించక అందుబాటుగాని పనులుచేయుటకు తీర్మానముల ప్రవేశపెట్టి అవి గెలిపించగలుగుట అధిక సంఖ్యా సభ్యులుగల చేర్మేనుపార్టీవారి దోహదము, సహకారము లేకుండా జరుగజాలనిపని. అట్టి తీర్మానములు ఆర్థికస్థితిని విచారించనిది అందుబాటు కానివి అని చెప్పుట అధ్యక్షుని యభిప్రాయముకాని ప్యాసుచేసిన మెజారిటీ సభ్యుల యభిప్రాయము కాజాలదు.

పురపాలక సంఘములోని కాంగ్రెసు పార్టీవారు, అధ్యక్షులు చెప్పినట్లు కుయుక్తులకు లోనుగాకపోవుటయేగాక, కాంగ్రెసు ఆదేశములు సమర్థించి చేయు పనులకు ప్రవేశపెట్టు తీర్మానములకు చేర్మేను పార్టీవారే ఇదివరలో సహకారము చేయుచున్నట్లు, కాంగ్రెసుపార్టీవారి తీర్మానములు నెగ్గుటవల్ల రాజకీయ అనుచున్నవి.

చేర్మేనుగారు ఇప్పటికైనా పట్టణక్షేమములు మనస్సునందుంచుకొని పట్టణ ప్రయోజనములకొఱకు తన వ్యక్తిత్వమునకు మాత్రమే ప్రాధాన్యము నివ్వక తమ పార్టీ సభ్యులతలేనే కాంగ్రెసుపార్టీతో సహకరించి పట్టణాభివృద్ధికి తోడ్పడ కలుసుకొనుగాక అని మేము ఆశించుచున్నాము.

విజయవాడనుండి కాశీ విశ్వనాథంగారి సంపాదకత్వమున సర్వోదయ అను వారపత్రిక యీనెల 23 వ తారీఖునుండి ఇలువడును.

శ్రీమతి టి. సూర్యకుమారి ఈమధ్య రాజమహేంద్రవరం వెళ్ళినప్పుడు శ్రీ జేరత శ్రీ రామమూర్తి స్మారకభవన సంఘంవారు జిల్లాజడ్జి భార్య శ్రీమతి పింటో అధ్యక్షతను సభజరిపి రజత పట్టెలతో సన్మానించిరి. సూర్యకుమారిగారు ప్రాశస్త్యమును గురించి పలువురు మహిళలుపన్యసించిరి.

ఉపాధ్యాయుల కోర్కెలు

ఆంధ్ర ఉపాధ్యాయుల ఫెడరేషన్ తీర్మానాలు

బాపట్లపురం, జనవరి 9: ఆంధ్ర ఉపాధ్యాయుల ఫెడరేషను అర్థసంవత్సరపు సమావేశ నిన్న నిన్నటి శ్రీ చిట్టా బాల కృష్ణశాస్త్రిగారి అధ్యక్షతలెనె జరిగెను. శ్రీ వి. గోపాలకృష్ణగారు పతాక వందనం కార్యక్రమము జరిపి, సభను ప్రారంభించిరి. ఆహ్వాన సంఘము తరపున యస్. ఫణిసేనరావుగారు స్వాగతోపన్యాసము కు, సభ్యులకు స్వాగతమిచ్చిరి. ప్రస్తుతము విద్యా విషయములలో జరుగుచున్న మార్పులనురించి మాట్లాడిరి.

అధ్యక్షులు ఉపన్యసించుచూ గ్రామ్ కమీషన్ రిపోర్టు ఆంధ్రులకు అనర్థదాయకముగా యున్నప్పటికి ఆంధ్రరాష్ట్రము తప్పక వచ్చుననియు, అట్టిస్థితిలో తెలుగు జిల్లా లన్నిటిలోనుగల ఉపాధ్యాయులందరు ఫెడరేషన్ మెంబర్లుగాచేరి దానికి బలము చేకూర్చాలని ఉపాధ్యాయులకు హెచ్చరించిరి. స్వతంత్ర హిందూదేశమునకు కావలసిన భావిపౌరులను తయారు చేయుటకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వములు చేయుచున్న కృషిని ప్రశంసించిరి. కాని ప్రభుత్వము దేశములోని నిరక్షరాస్యతను నిర్మూలించుటకుగాను దేశమంతటా నిర్బంధ ప్రాథమిక విద్యావిధానమును నేటివరకు అమలుజరుపనందుకు విచారము తెల్పిరి. గత మాసములో పలుచోట్ల వివిధ విద్యాసంస్థలు విద్యాబోధనల విషయములోను, ఉపాధ్యాయుల ఆర్థికస్థితి, వేతనాభివృద్ధి విషయములోను చేసిన తీర్మానములను, కృషిని విపులీకరించిరి. విశ్వవిద్యాలయ కమీషన్‌వారు ప్రస్తుతము కళాశాలలో యున్న పరిస్థితుల గురించియు, కళాశాల విద్యావిషయమును దాని మార్పులగురించి సాకల్యముగా విచారణ చేసినందుకు కమీషన్‌వారికి కృతజ్ఞతను జెల్లడించుచూ, కళాశాల విద్యాబోధనలలో రానున్న మార్పులను ఉపాధ్యాయులు గమనించి, అట్టి మార్పులను ద్విగుణీకృతముగా విజయవంతము చేయాలని ఉపాధ్యాయులను హెచ్చరించిరి.

ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ వి. యల్. నరసింహంగారు గత 6 మాసములలోను ఫెడరేషన్ చేసిన కార్యక్రమమును విపులీకరించుచూ నివేదిక సంక్షిప్తంచిరి. అఖిలభారత టీచర్సు ఫెడరేషన్ మహాసభలకు హాజరైన శ్రీ ఎ. సత్యనారాయణగారు ఆ సభలలో జరిగిన విషయములను తెల్పిరి. పి. నరసింహారావు, జి. కృష్ణమూర్తి, సి. రామారావు, సి. హెచ్. శ్రీనివాసరావుగార్లు సెకండరీ విద్యా విధానములో అమలుజరుగనున్న మార్పుల గురించి ఉపన్యసించిరి.

సెంట్రల్ సేకమీషన్‌వారిస్థిపారిస్సు ప్రకారము ఉపాధ్యాయులకు వేతనాభివృద్ధి కావాలని, మిగతా అలవెన్సులు పూర్తిగా ఇవ్వాలని, ప్రభుత్వపు పాఠశాలలకు పర్తింపు సెలవు నిబంధనలు మిగతా పాఠశాలలకు వర్తింప జేయాలనియు, అనారోగ్యము, నిపుణతగల్గి ఆరోగ్యవంతులుగా ఉండే ఉపాధ్యాయులకు రిటైరుమెంటు గడువు 60 సం॥ములకు పొడగించాలని, పబ్లికు సంస్థలన్నిటిలోను ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యము చేకూర్చాలని ప్రభుత్వమును కోరుచు తీర్మానములు చేసిరి.

పంచాయతీబోర్డు అధ్యక్షుని రాజీనామా

ఉపసంహరించుకోవలెనని సభ్యుల నిర్ణయము

మార్కాపురం, జనవరి 10: నిన్న ఉదయం జరిగిన స్థానిక పంచాయతీబోర్డు ప్రత్యేక సమావేశమునందు అధ్యక్షులు పాలుట్ల విశ్వనాథరావుగారు, తొన్ని కారణాంతరములచే, తమ పదవికి రాజీనామా కొనసాగు చదువు పత్రమును బోర్డు ఆమోదముకొరకు పెట్టిరి. సభ్యులందరు విశ్వనాథరావుగారియందు సంపూర్ణ విశ్వాసమును కలిగియున్నారు, వారు యింతకాలము బోర్డుపని తద్వారా ప్రజలకు చేసిన సేవకు అభినందించుచు వారికి తన్ని విషయములందును హృదయపూర్వకముగ సహకరించెదమని, కావున రాజీనామా పత్రమును ఉపసంహరించుకోవలెనని కోరుచు తీర్మానించిరి. ఎక్జిక్యూటివ్ ఆఫీసరు అప్పలకొండ వెంకట సుబ్బయ్యగారు, లోకలు బోర్డు చట్టము 16 వ సెక్షన్ ప్రకారము అధ్యక్షులు యిచ్చిన రాజీనామా, బోర్డు యెదుట ప్రవేశపెట్టినందున అది ఆమోదించకుండుట కధికారములేదని, ఒకసారి రాజీనామా నిచ్చిన తరువాత ఉపసంహరించుకొన వీలులేదని తెలిపిరి.

తిరుత్తని, శ్రీ జ్యోతి ఆశ్రమాధిపతి సద్గురు శ్రీ జ్యోతి స్వాములవారి 62 వ జన్మదినోత్సవము జనవరి 11-న జరుపబడెను. హరికథా కాలక్షేపములు, పురాణ పఠనములు, ఫలహారాదులతో పర్వదినము జరిగినది.

ధాన్యం కొనుగోలులో మిల్లువారిదోరణి

ప్రభుత్వము గమనించవలసిన అంశములు

నిడుబ్రోలు, జనవరి 10: మిల్లు యజమానులు ధాన్యమును కొనుగోలు చేయుటలో, రైతులకు నష్టదాయకమైన విధానము లవలంబించుచున్నారని, నిలింపధరకన్న, బస్తా 1 కి ఒక రూపాయి, రూపాయి నాల్గు అణాలు తక్కువకు, ధాన్యం తీసుకొను చున్నారని, యితరుల పేర ధాన్యం నిలువలు చేయుచున్నారని, కృష్ణ, ఉభయ గోదావరి, గుంటూరు జిల్లాల రైతులవద్ద నుండి, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు పార్లమెంటరి అయిజక్ కమిటికి, అనేక ఫిర్యాదులు వచ్చుచున్నట్లు, తెలిసినది.

యీ సందర్భమున అయిజక్ కమిటి కార్యదర్శి, శ్రీ జి. యల్. నారాయణగారు ప్రభుత్వ జి. ఓ. ను విశదీకరించవలసినదని, మిల్లు యజమానులు బస్తా 1 కి రు 15-0-0, 15-4-0 వరప్పున కొనుగోలు చేయుచున్న పరిస్థితిలో, ధాన్యమును విధిగా అమ్ముకొనుచున్న రైతు అవసరమును గుర్తించవలసినదిగాను, మిల్లు యజమానుల "బ్లాక్ మార్కెటు" ను అరికట్టవలసినదిగాను, ధాన్య నేకరణను "ఉత్పత్తి కొనుగోలు" దార్ల సంఘాల పరం చేయవలసినదిగాను, ప్రభుత్వమును కోరుచూ, రాయబారములు జరుపుచున్నట్లు తెలియుచున్నది.

కవిరాజవర్ధంతి

వారంరోజులు ఉత్సవాలు జరుపుట కేర్పాట్లు

చెనాలి, జనవరి 14: కవిరాజ త్రిపురనేని రామస్వామి చౌదరి స్మారక సంఘ ప్రచురణ కార్యదర్శి అవుల గోపాల కృష్ణమూర్తిగారు యీ క్రింది ప్రకటన చేసిరి: త్రిపురనేని కవిరాజు మరణించి యీ నెల 17 వ తేదీకి 6 సంవత్సరాలవుతుంది. ప్రపంచం, రోజు రోజుకూ అత్యంత క్లిష్టమైన నైతిక, సాంస్కృతిక విషమస్థితిలో చిక్కి, తరణోపాయం కోసం త్రొక్కిసలాడుచూవుంది. ఈ క్లిష్ట స్థితిలో, ఆర్థిక, రాజకీయ, సాంఘిక విప్లవాల కన్నా ముందు జరగవలసింది శాత్త్విక విప్లవం-భావ విప్లవం-అని ప్రబోధించిన కవిరాజు సందేశాన్ని యీనాడు మనం మరిమరి స్మరించాలి. కాబట్టి, వాడవాడలా యీ నెల 17 వ తేదీనుంచి 24 వరకూ 'కవిరాజ వర్ధంత్యుత్సవాలు' జరపాలని, కవిరాజ సందేశాన్ని ఇదజల్లాలని కవులకు, గాయకులకు, కళాభిమానులకు, విమర్శకులకు, సర్వ తారాణికులకు విజ్ఞప్తిచేస్తూ, ప్రజలు వివిధగా యీ వుత్సవాల్లో పాల్గొనాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీరంగనగర అగ్రహారంలో కలరావల్ల 5 గురి మరణం

నగరి, జనవరి 14: ఇచ్చటికి సమీపమందున్న శ్రీరంగనగర అగ్రహారంలో నాలుగు రోజులుగ కలరావ్యాధి ప్రబలి ఇంతవరకు 5 గురు మరణించిరి. ఆరూరు, నెట్టేరి, తెల్లసంట గ్రామములలో కూడ ఈ వ్యాధి వున్నది.

శ్రీరంగనగర అగ్రహారంలో ఈ వ్యాధి పీడితులకు, ఎ. మురుగేశ మొదలియారు గారు సహాయపడు చున్నారు. వారు నాతో మాట్లాడుచు, ఈ వ్యాధి తగిలిన వారందరు ఇచ్చటికి 3 నెలల క్రితం పొట్టకూటికి వచ్చినవారని, ఈ విషయం ఆరోగ్యశాఖవారికి తెలిసినా చర్య ఏమియు పుచ్చుకొనలేదని, నగరి మెగాడిస్టు ఆసుపత్రివారే వచ్చి లేస చికిత్సలు చేయుచున్నారని, చనిపోయినవారి శవములను శ్మశానమునకు తీసుకొని వెళ్లుటకు కూడ లేకున్నదని, ఏ అధికారులకు తెలిసినా ప్రయోజనముండుటలేదని తెలిపిరి.

(స్వ. వి.)

తిరుత్తని తాలూకాలో 35 మరణములు

తిరుత్తని, జనవరి 12: ఈ తాలూకా పిరణక్కూరు పారిజకలగూడెము, పళ్ళిపట్టు, వేలంకంత్రికలలో కలరావ్యాధి బహు ఉగ్రతముగా బాధించుచున్నది. దరిదాపుగా యింతవరకు ముప్పదైదు మరణములు సంభవించియున్నవి. ఆరోగ్యశాఖాధికారులు వ్యాధి నివారణమునకు కృషిచేయుచున్నారు. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర శిల్ప పారిశ్రామిక సంఘ కార్యవర్గ సమావేశము జనవరి 22-న తీరాలలో చోటా చంద్రశేఖరరావుగారి భవనమందు జరుగును.

గుంటూరుజిల్లా సోషలిస్టుపార్టీ మహాసభలు, ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కూలీ పంచాయితీసభ, గుంటూరుజిల్లా కిసాన్ పంచాయితీ సభలు యీనెల 18, 19, 20 తేదీలలో బాపట్ల తాలూకా పెదనందిపాడు గ్రామంలో జరుగును.

రాఘవకళామందిర నిర్మాణ ప్రయత్నం

నాటకకళా పరిషత్తు తీర్మానం

ఏలూరు, జనవరి 12: నాటకకళాపరిషత్తు నాలుగవది సమావేశమున కార్యనిర్వహణకు సంబంధించిన చర్చలు తీర్మానములు జరిగెను. ఉదయం విషయ నిర్ణయసంఘంవారు సమావేశమై పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టవలసిన తీర్మానముల చర్చించిరి.

పరిషత్తు నిర్వహించుచున్న పోటీనాటక ప్రదర్శనములలో స్త్రీ పాత్రలు స్త్రీలే నిర్వహించి తీరవలెననే నియమాన్ని సడలించి, సమర్థులను పురుషులుగూడ స్త్రీపాత్రలు ధరించుట కవకాశమీయవలెనని మం. చంద్రశేఖర్‌గారు ప్రతిపాదించిన తీర్మానముపై తీవ్రచర్చ జరిగెను. పరిషత్తు నిబంధనల్ల సమర్థతతో స్త్రీ పాత్రలు సమర్థతతో నిర్వహించగల పురుషులకు అవకాశం లేకపోవుటయే గాక, సమర్థులయిన స్త్రీ నటులు లభించని నాటక సమాజాలు చాల ఇబ్బందులు పడవలసి వచ్చుచున్నదని చంద్రశేఖర్‌గారు అనిరి. స్థానం నరసింహారావు, ఎన్. రామారావు రామచంద్ర కౌశ్యప, బి. వి. నరసింహారావు మున్నగువారు తీర్మానమును బలపర్చిరి. మాధవపెద్ద వెంకట్రామయ్య, కూర్మా వేణుగోపాలస్వామి, దాడిగోవిందరాజులు, బసవరాజు సుబ్బారావు ప్రభృతులు తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ఈతీర్మానం చేయడంవల్ల స్త్రీలను నాటకరంగం మీదికి రాబట్టవలెననే ఉద్దేశమునకు భంగం వాటిల్లుననీ, పరిషత్తు అదర్శాలలో దనుకంజ వేయుట యగునని, సుడిపిరి. తీర్మానం వీగిపోయెను. అనంతరం అట్టే చర్చలేకుండానే ఈ క్రింది తీర్మానాలు విషయనిర్ణయ సమావేశంలోను, అనంతరం మహాసభలోనూ ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి. ఈ సమావేశములు పరిషద్భ్యక్షులు రంగయ్యస్వామి రావుగారు అధ్యక్షత సహించిరి.

శోటుతో పూజ్య బాపూజీ మరణమునకు సానుభూతి తెల్పు తీర్మానము నిలువబడి ఆమోదించబడినది. అనంతరము న్యాయవాది ఎం. గోవింగరాజాచారి, కొత్తపల్లి లక్ష్మయ్య, పి. ఎ. రంగారావు గార్ల మృతులకు సానుభూతి తీర్మానములు చేయబడెను.

విజయవాడలో నిర్మింపతలపెట్టిన రాఘవ కళామందిర నిర్మాణము విషయమై ప్రయత్నములు చురుకుగా జరుపుటకు కాజ వెంకట్రామయ్య, స్థానం నరసింహారావు, మాధవపెద్ది వెంకట్రాయ్య, పసల సూర్యచంద్రరావు, బందా కనకలింగేశ్వరరావుగార్లతో ఉపసంఘమును నియమించవలసినది. 'నాట్యకళ' పత్రికను పునరుద్ధరించుటకు వలసిన ప్రయత్నములు జేయుటకు నార్ల వెంకటేశ్వరరావు, కొండముది గోపాలరాయశర్మ, రావూరి వెంకట సత్యనారాయణ, ఎ. మాధవాచార్యులు గార్లతో ఉపసంఘము నియమింపబడెను.

ఆంధ్రవిశ్వ విద్యాలయము "కళాప్రపూర్ణ" బిరుదమును నాట్యకళా ప్రపూర్ణులకు యివ్వవలెనని విశ్వ విద్యాలయాధికారులను కోరవలెనని.

ఆంధ్రనాటక కళాపరిషద్వార్షిక సమావేశముల సందర్భపు పోటీనాటక ప్రదర్శనములకు వివాదరహితమైన విధింపకుండు నటుల చట్టమును సవరింపవలసినదిగా ప్రభుత్వమును కోరడమైనది. పరిశీలకులవారు నిర్వహించెడి నాటకములలో స్త్రీ పాత్రలు స్త్రీలే ధరింపవలెనను నియమముతో ఏకీభవిస్తూ, సుమారు 50 సంవత్సరములు గల ముదుసలి స్త్రీలపాత్రలు ధరించుటకు పరిషత్ప్రతినిధుల పరీక్షకు లోబడి పురుషులకు అనుమతి యొసంగవలెనని కార్యవర్గమునకు సూచింపబడెను. ఇకనుంచీ పరిషత్కార్యవర్గ సభ నెలకొకసారి నిర్ణీత తేదీని ప్రతిజిల్లాలోను జరుపుటకు, అసభ జరుపు రోజున ఆ జిల్లాలో పరిషత్తుకు అనుబంధముగా యున్న ఏయొక నాటకసమితి చేతనైననూ వారి అభిమాన నాటకమును ప్రదర్శింపజేసి, తద్వారా పరిషత్తుకు నిధిని సేకరించుటకు తీర్మానింపబడెను.

నాటక ప్రదర్శనముల విషయములో జిల్లా అధికారులు, పురపాలక సంఘములు మొదలైన స్థానికసంస్థల అధికారుల కమర్షియల్ టాక్సు అధికారులవలన కలుగు యిబ్బందులు, చట్టములో యున్న లోపములు మొదలగునవన్నియూ పరిశీలించి, ప్రభుత్వ దృష్టిగమనకు తెచ్చి, సవరింపజేయుటకు బందా కనకలింగేశ్వరరావు, దాడి గోవిందరాజులు, కొజ వెంకట్రామయ్య, పసల సూర్యచంద్రరావు, తాడిమళ్ళ సుబ్బారావుగార్లతో ఒక ఉపసంఘము నియమించబడెను.

నాటక కళాపరిషత్తులో అనుబంధ సంఘములుగూడా సభ్యులుగా యుండుటకు, వారు రెండవ సంవత్సరమునుండి సభ్యులకు 1 కి 1 రూపాయి సభ్యత్వ రుసుము ఏర్పాటు చేయుటకు, నియమావళిని సవరింపవలసినదిగా తీర్మానించిరి.

రాఘవ కళామందిర నిర్మాణము నిమిత్తం అనుబంధ నాటక సంఘములన్నియూ శనీసము ఒక ఉచిత ప్రదర్శనమునూ, నటులందరూ కనీసము ఒక ప్రదర్శనమునకు తాము సంపాదించు రుసుమునూ యివ్వవలసినదని కోరడమైంది. పరిషత్తు నిర్వహించే నాటక పోటీలలో ఉత్తమ నాటకముగా పరిగణింపబడిన నాటకమును ప్రదర్శించిన సమాజమునకు రు 116/- ప్రతి సంవత్సరము యిచ్చుటకు బాధ్యతను జేసిన శ్రీమతి రాజేశ్వరి దేవి గారిని అభినందించుచూ, తీర్మానింపబడెను.

తరువాత కాజవెంకట్రామయ్య, స్థానం నరసింహారావు గార్లు పరిషత్తు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడిరి.

పరిషత్తుకు అన్నిఏర్పాట్లుజేసి, మంచి ఆతిథ్య మొసంగిన ఆహ్వాన సంఘము వారికి కృతజ్ఞత తెల్పుచూ తీర్మానింపబడెను.

అనంతరం, పరిషత్కార్యదర్శి, మాధవాచార్యులుగారు పరిషత్తు ఏమీ చేయుటలేదను విమర్శలకు సమాధాన మిచ్చుచు, ప్రతి సంవత్సరమూ పరిషత్తులో ప్రదర్శించు నిమిత్తము కవులు నూతన నాటకములు వ్రాయుట, వానిని నటులు లక్ష్యత్సాహముతో, పరిషత్తువారి పారితోషికం పొందుటంకుకు ప్రయత్నించుటయూ, ఉత్తమ నాటకప్రదర్శనములు జరుగుటయూ, పరిషత్తు లక్షరూపాయల విలువగల స్థలము సంపాదించుకొనుటయూ జరిగినదనియు, తగినంత పని చేయులేదని నిరుత్సాహ పడుటకంటె, ముందు ద్విగుణితోత్సాహముతో పనిచేయుటకు కృతనిశ్చయులగుట మంచిదనియూ నుడివిరి.

సాయంకాలం గుంటూరు నాట్యమండలివారు "అంతర్వాణి", శ్రీ ముట్నూరు కృష్ణరాయ నాట్య మండలివారు "పెద్దమనిషి", ముదినేపల్లి జ్యోతీ నాట్యమండలి వారు "పరితాపము" అనే నాటికా నాటకములను ప్రదర్శించిరి.

ప్రదర్శనముల అనంతరము మోతే కృష్ణరావు, మోతే నారాయణరావు గార్ల కుటుంబమునకు చెందిన రమేశ, లీలకుమారి, మున్నగువారు భరతనాట్య ప్రదర్శనములను, విజయవాడ ఆల్ యిండియా రేడియో కేంద్రనిర్వాహకులలో యొకరైన యండమూరి సత్యనారాయణగారు "పరమాణు యుగంలో శస్త్రచికిత్స" అనే హాస్యరస భరిత ఛాయాచిత్ర ప్రదర్శనమును ఇచ్చిరి.

పోటీలలో నెగ్గినవారికి బహుమతులు

అనంతరం యీ సంవత్సరము నాటక పోటీలలో గెలుపుపొందినవారికి బహుమతు లివ్వడమయ్యెను. నాటక ప్రదర్శనమునకు ప్రథమ బహుమానము రోలింగ్ షీల్డు పర్మనెంటుకప్పు వెంకటగిరిఅమెచ్యూర్స్ వారి "ఎస్. జి. ఓ." నాటక ప్రదర్శనమునకు యివ్వబడెను. నాటక రచనలో ప్రథమ బహుమానము నటనలో ప్రథమ బహుమానముకూడ ఈ నాటక రచయిత, ఇందు 'గోపీ' పాత్రధారి అయిన ఆచార్య ఆత్రేయగారికి యివ్వబడెను. యీ నాటకములో 'సీత' పాత్ర ధరించిన బాలామణికి ప్రత్యేక బహుమానమున్నూ, ఉత్తమ నాటక ప్రదర్శనమునకు ప్రత్యేకముగా రాజేశ్వరి దేవిగారిచ్చిన రూ. 116/-లు కూడ ఈ సమాజమువారికి యివ్వబడెను.

నాటక ప్రదర్శనములో రెండవ బహుమానము ముదినేపల్లి జ్యోతీ నాట్యమండలి వారి "పరితాపము" నకు యివ్వబడెను. ఈ నాటకములో "పద్మ" పాత్రధారిణి శ్రీమతి కొమరగిరి తిలకంగార్కి ఉత్తమనటీమణికి శ్రీమతి భానుమతీదేవిగారు ఇచ్చిన ప్రత్యేక రజత పాత్ర బహూకరింపబడెను.

నాటికలలో ప్రథమ బహుమానము బాపట్ల జాతీయకళా మందిరమువారి "తారాబలము" నకు, "రెండవ బహుమానము" గుంటూరు నాట్యసమితివారి "అంతర్వాణి"కి యివ్వబడెను.

అనంతరము ప్రదర్శనములో నటించిన మరి కొందరు నటీనటులకు ప్రత్యేక బహుమానములుకూడ యివ్వబడెను. పరిషత్తువారు బహూకరించినరజతపాత్రలన్నియు, చెలసాని అంజనేయులుగారుఇచ్చిరి. ఇదిగాక శ్రీ అడుసుమిల్లి సుబ్రహ్మణ్యంగారు జ్యోతీ నాట్యమండలివార్కి రు 100/- బహూకరిస్తూ, ప్రతిసంవత్సరమూ, తాము ఉత్తమనటునికి ప్రత్యేక బహుమానము క్రింద రు 100/- బహుమతి ప్రదానము చేయుచున్నారు.

ఓమ్మట స్థానం నరసింహారావుగారు, పరిషత్తు ప్రథమ బహుమానమును వరుసగా 3 సంవత్సరములకంటె పొందుచున్న కొంకటగిరి అమెచ్యూర్స్‌వారి అభినందించిరి. పరిషత్కార్యదర్శి, మాధవాచార్యులు గారు, ఆహ్వాన సంఘాధ్యక్షులు మోతే నారాయణరావుగార్లు పరిషత్తు నిర్వహణములో సహాయపడినవారందరికి కృతజ్ఞత తెల్పుటతో పరిషత్తుసమావేశము ముగిసెను.



కుష్ఠు ★ బొల్లి
మా నూతన కేటలాగు ఉచితము!
రెడ్డి & కో., (రిజిస్టర్డు)
గోపాలపురం. (తూ. గో. జిల్లా)
వయా, తణుకు.

మద్రాసు స్టాకిస్టులు.
జె. ఎం. షేత్, 2/3, ఇండర్‌రోడ్, మద్రాసు.



Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No 7, Thambu Chetty St., G. T. Madras.